# వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 226

VEKUVA SAMAYAM TELUGU DAILY

* Mahabubnagar * Hyderabad * Miryalaguda & Rangareddy సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు 8 తేది: శనివారం 19 సెప్టెంబర్ 2026





2వ పేజీలో...




**సమయం ప్రతినిధి:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున అసెంబ్లీ ఎన్నికల్లో, కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దిగడాన్ని వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి వేసిన పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పునిచ్చింది. కాగా.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి విజయం సాధించిన దానం నాగేందర్.. ఆ తర్వాత 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు. ఈ నేపథ్యంలో దానంపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. అయితే దానం పార్టీ ఫిరాయింపునకు పాల్పడలేదంటూ స్పీకర్ ట్రైబ్యునల్ గతంలో తీర్పు ఇచ్చింది. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మహేశ్వర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. 10వ షెడ్యూల్ ప్రకారం కాకుండా.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని, ఆయనపై అనర్హత వేటు వేయాలని హైకోర్టును కోరారు. అలాగే, పార్టీ ఫిరాయింపులపైనా స్పీకర్‌కు పలు ఆధారాలు సమర్పించామని, వాటిని పరిగణలోనికి తీసుకోకుండా.. సరైన ఆధారాలు లేవని స్పీకర్ ట్రైబ్యునల్ మార్చి 11న ఉత్తర్వులు ఇచ్చిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.




**సమయం ప్రతినిధి:** పశ్చిమ్ బెంగాల్‌లో అసెంబ్లీ ఉప ఎన్నకలు సమీపిస్తున్న వేళ.. తృణమూల్ కాంగ్రెస్‌లో నెలకొన్న గందరగోళానికి కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) తెరదించింది. టీఎంసీకి చెందిన రెండు వర్గాలకు కొత్త పేర్లు, ఎన్నికల గుర్తులను కేటాయించింది ఈసీ. మమతా బెనర్జీ నేతృత్వంలోని వర్గానికి 'మమత ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరును కేటాయిస్తూ.. 'ఫుట్‌బాల్ ప్లేయర్' గుర్తును ఇచ్చింది. ఇక రెబల్స్ గ్రూపైన రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని ఇంకో వర్గానికి 'డెమొక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్ పేరును ఖరారు చేస్తూ, 'ఎన్వలప్ కవర్ గుర్తును కేటాయించింది. కాగా.. ఇటీవల టీఎంసీ పేరు, ఆ పార్టీకి కేటాయించిన 'ఫ్లవర్(పూలు)-గ్రాస్(గడ్డి)' ఎన్నికల గుర్తును ఇరు వర్గాలు వినియోగించకుండా ఈసీ మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 6న జరిగే(నందిగ్రామ్, రేజీనగర్) ఉపఎన్నికల్లో ఇబ్బందులు తలెత్తకుండా రెండు వర్గాలకు తాత్కాలికంగా ఇలా కొత్త పేర్లు, గుర్తులను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈసీ ఆదేశాల ప్రకారం.. ఈ వివాదంపై తుది నిర్ణయం వెలువడే వరకు ఇరువర్గాలు అసలు పార్టీ పేరు, రిజర్వ్‌డ్ గుర్తును ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదు. దానికి బదులుగా ఉపఎన్నికల కోసం కేటాయించిన కొత్త పేర్లు, గుర్తులతోనే పోటీ చేయాల్సి ఉంటుంది.




**సమయం ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విమానయాన ఖర్చులపై వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశాయి. పవన్ కల్యాణ్, నారా లోకేశ్ అధికారిక పర్యటనలకు ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అధికారులు తెలిపారు. బడ్జెట్ మొత్తం సీఎం పర్యటనలకే ఖర్చు చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో ప్రమోట్ చేస్తుండడాన్ని ప్రభుత్వ వర్గాలు తప్పుపట్టాయి. గవర్నర్, కేంద్ర మంత్రుల పర్యటనలకు సంబంధించిన హెలికాప్టర్ సేవలు, గిరిజన ప్రాంతాల్లో ఎయిర్ అంబులెన్స్ సేవలు కూడా APACL పరిధిలోనే ఉంటాయని వివరించాయి. అలాగే నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను తరలించేందుకు ప్రత్యేక విమానాలకు అయిన ఖర్చులు కూడా ఇందులో ఉన్నాయని పేర్కొన్నాయి. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగానే సీఎం చంద్రబాబు తరచూ జిల్లాల పర్యటనలు చేస్తున్నారని ప్రభుత్వం తెలిపింది. 'పేదల సేవలో', 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర', 'మీ భూమి-మీ హక్కు', 'సంజీవని' వంటి కార్యక్రమాల ద్వారా ప్రతి నెలా క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తున్నారని పేర్కొంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి APACLకు రూ.54.63 కోట్లు కేటాయించగా.. తొలి రెండు త్రైమాసికాలకు రూ.30.95 కోట్లు మాత్రమే విడుదలైనట్లు అధికారులు తెలిపారు.

# పత్తికి పెరిగిన డిమాండ్..

## మద్దతు ధరకు మించి విక్రయాలు
## సీసీఐ కొనుగోళ్లు లేనట్లేనా?
## దేశ వ్యాప్తంగా తగ్గిన పత్తి సాగు



**సమయం ప్రతినిధి :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో ఈసారి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోళ్ల అవసరం తగ్గే పరిస్థితి కనిపిస్తోంది. మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్, కర్ణాటక లో వర్షాభావ పరిస్థితుల వల్ల పత్తి సాగు గణనీయంగా తగ్గింది. దీంతో దేశ వ్యాప్తంగా పత్తికి డిమాండ్ పెరిగింది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో కొత్తపత్తి రాక మొదలైంది. గరిష్ట ధర రూ.9,200, మోడల్ ధర రూ.9,100 నమోదైంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2026-27 సీజన్ మద్దతు ధర రూ.8,667 కాగా, జమ్మికుంట వ్యవసా య మార్కెట్లో గురువారం రూ.8,700 ధర పలికింది. ఈ సీజన్‌లో మద్దతు ధరను అధిగమించి పత్తి ధరలు పలికే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీసీఐ కొనుగోళ్లకు పెద్దగా అవకాశం ఉండకపోవచ్చన్న అభి ప్రాయం మార్కెట్ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. పత్తి ధరను నిర్ణయించడంలో కేవలం క్వింటాల్ ధర కా కుండా జిన్నింగ్ తర్వాత వచ్చే బేల్, పత్తి గింజల ధరలు కూడా కీలకం. దేశీయ స్పిన్నింగ్, టెక్స్‌టైల్ పరిశ్రమలో ముడి పత్తికి డిమాండ్ కొనసాగుతోంది. పత్తి వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సరఫరా-డిమాండ్ సమీకరణాలు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి.

**మార్కెట్ పరిస్థితులపై ధరలో మార్పులు :** దేశీయ పత్తి లభ్యత, దిగుమతులపై డ్యూటీ మినహాయింపు, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, కొత్త పంట దిగుబడి.. ఈ నాలుగు అంశాలే రానున్న రోజు ల్లో పత్తి ధరను నిర్ణయించనున్నాయి. ప్రస్తుతం మార్కెట్ ధర మద్దతు ధర కంటే పైనే ఉండటంతో రైతుకు సీసీఐ కంటే ప్రైవేట్ మార్కెట్ ధరే కీలకంగా మారింది. అయితే కొత్త పత్తి భారీగా మార్కెట్‌కు వచ్చే సమయంలో ధరలు తగ్గితే పరిస్థితి మారే అవకాశం ఉంది. మార్కెట్ ధర.. మద్దతు ధర కంటే పైన కొనసాగితే రైతు ప్రైవేట్ మార్కెట్‌లోనే విక్రయించే అవకాశం ఉంటుంది. మద్దతు ధరకంటే దిగువకు పడిపోతే సీసీఐ కొనుగోళ్లు రైతుకు రక్షణగా నిలుస్తాయి.

**దిగుమతులపై డ్యూటీ ఎత్తివేత**

దేశీయ టెక్స్‌టైల్ పరిశ్రమకు పత్తి లభ్యత పెంచ డంతో పాటు ముడి సరుకు వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జూన్ 1 నుంచి అక్టోబరు 31వరకు పత్తి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీ, వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధి సెస్‌ను పూర్తిగా మినహాయించింది. గతంలో పత్తి దిగుమతులపై 11శాతం వరకు డ్యూటీ ఉండేది. దేశీయ మార్కెట్లో ధరలు అంతర్జాతీయ మార్కెట్ల కంటే ఎక్కువగా ఉన్నప్పుడు స్పిన్నింగ్, టెక్స్‌టైల్ పరిశ్రమకు దిగుమతులు ఉపయోగపడేలా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటుంది. దేశీయంగా పత్తి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో విదేశీ పత్తి దిగు మతులు పెరిగాయి. 2025-26లో ముడి పత్తి దిగుమతులు 10.13లక్షల టన్నులకు చేరా యి. అంతకు ముందు ఏడాది 5.62లక్షల టన్నులుగా ఉన్నాయి. దేశీయ మార్కెట్లో పత్తి ధరలు అధికంగా ఉంటే మిల్లులకు దిగుమతి పత్తి ప్రత్యామ్నాయంగా మారుతుంది. దీంతో దేశీయ పత్తి ధరలపై కూడా దిగుమతుల ప్రభావం ఉండే అవకాశం ఉంది.




**సమయం ప్రతినిధి:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర మంత్రి, బీజేపీ నేత జి. కిషన్‌రెడ్డి స్వాగతించారు. ఈ తీర్పు కాంగ్రెస్‌కు గుణపాఠం, చెంపపెట్టు వంటిదని ఆయన వ్యాఖ్యానించారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా మరో పార్టీలో చేరడం ప్రజాభీష్టానికి వ్యతిరేకమని కిషన్‌రెడ్డి అన్నారు. దానం నాగేందర్ కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే పార్టీ మారారని పేర్కొన్నారు. ప్రజల తీర్పుతో ఒక పార్టీ తరఫున గెలిచిన తర్వాత.. మరో పార్టీలో చేరే విషయంలో ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని కిషన్‌రెడ్డి అన్నారు.




**సమయం ప్రతినిధి:** దాదాపు పదేళ్ల తర్వాత తెలంగాణ ఆర్టీసీలో ఎన్నికల నగారా మోగింది. ఆర్టీసీలో గుర్తింపు పొందిన సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను కార్మిక శాఖ శుక్రవారం విడుదల చేసింది. అక్టోబర్ 9వ తేదీన ఆర్టీసీ గుర్తింపు సంఘానికి ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 17వ తేదీన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ఫలితాలు ప్రకటించనున్నారు. సోమవారం నుంచి ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది.

# బీసీల జనాభా తక్కువగా చూపే కుట్ర..
## కేంద్రంపై కవిత విమర్శలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 18:** బీసీ కులాల జనాభాను తక్కువ చేసి చూపే కుట్ర జరుగుతోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ది యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్, సకల జన సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పాలిటిక్స్ బియాండ్ క్యాస్ట్' సదస్సులో మాట్లాడుతూ.. కేంద్రం చేసే జనగణనలో బీసీ ఉప కులాలను కూడా కలిపి లెక్కించాలని డిమాండ్ చేశారు. కులం కోసం ప్రత్యేక కాలం ఉండాల్సిందే అని స్పష్టం చేశారు. కులగణనకు ఇంకా నాలుగు నెలల సమయం ఉందని.. కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆలోచనా విధానం మారితేనే కుల వివక్ష నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు. కులం అనేది చాలా కోణాలతో కూడిన జఠిలమైన సమస్య అని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కూడా చాలా పరిష్కారాలు అవసరం ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా రాజ్యాధికారంలో అన్ని కులాలను భాగస్వామ్యం చేస్తూనే వారిని ఆర్థికంగా బాగుచేయాలని సూచించారు. ఈ కుల వివక్ష అనే రోగాన్ని కచ్చితంగా పొగొట్టాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ ఉద్యమంలో జై తెలంగాణ అనేందుకు భయపడిన వాళ్లను కూడా బయటకు వచ్చి గట్టిగా మద్దతు తెలిపేలా చేశామని కవిత అన్నారు. బతుకమ్మ, బోనాలు ఎత్తుకుంటే లక్షలాది మంది ఆడవాళ్లు వచ్చి తెలంగాణ ఉద్యమానికి జై కొట్టారని చెప్పారు. ఆ పోరాటాల ఫలితంగా తెలంగాణను సాధించుకున్నామని.. అదే విధంగా కులాల విషయంలోనూ పరిష్కారాలు వెతకాల్సి ఉందన్నారు. కేంద్రం చేసే జనాభా గణనలో కులాల జాబితాలో ఓబీసీ కాలం పెట్టాల్సిందే అని అన్నారు. అదే విధంగా డ్రాప్ బాక్స్ అనేది కూడా కులగణనలో ఉండాలన్నారు. కేంద్రం జనాభా గణనలో బీసీ అనే కాలం మాత్రమే పెడతామని చెబుతోందని.. కానీ బీసీల్లో ఉపకులాల కాలం కూడా ఉండాలనే కోరుతున్నామని తెలిపారు. దేశంలో ఒకే కులానికి సంబంధించి ఒక్కో రాష్ట్రంలో ఒక్కో స్టేటస్ ఉందన్నారు. ఉపకులాలను కూడా లెక్కించకపోతే ఆయా కులాల జనాభా చాలా తక్కువగా ఉన్నట్లు చూపే పరిస్థితి వస్తుందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ చెప్పారు.

# పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 18:** వ్యాధుల నివారణకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, సహాయ కలెక్టర్ శిక్షణలో ఉన్న సాయి శివాని, జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకటరెడ్డి, డీఆర్‌డీఓ నర్సింహులు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తాచెదారాన్ని తొలగించడం, పారిశుధ్య చర్యలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడంతో పాటు ప్రతి ఒక్కరినీ స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని కలెక్టర్ అన్నారు. గ్రామాలు,



పట్టణాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, తద్వారా సమాజం, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. స్వచ్ఛతను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## సామాన్యుల సింహ దాహాలు!!

మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) విభాగం ఇటీవల ఇస్కాన్ (కృష్ణ చైతన్య ఉద్యమ సంస్థ) నిర్వహించే ఈటరీ (మెస్‌లు, టిఫిన్ సెంటర్లు, హోటళ్లు మొదలైనవి)లపై దృష్టి పెట్టింది. ఇస్కాన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదు. అదొక అంతర్జాతీయ మత, ఆధ్యాత్మిక ఉద్యమం. లక్షలాది అనుయాయులు ఉన్న ఉద్యమమది. అయితే ఎఫ్‌డీఏ కమిషనర్ తుకారామ్ ముండే లక్ష్యం స్పష్టంగా ఉన్నది: ఆహార కల్తీని నిరోధించడం. ఆయన దృష్టిలో ఎవరూ చట్టం కంటే ఉన్నతులు కాదు. ఇస్కాన్ సైతం అందుకు మినహాయింపు కాదు. అందుకే ఆ సంస్థ నిర్వహించే ఈటరీలపై దాడులు. ఎఫ్‌డీఏ కమిషనర్‌గా తుకారామ్ ముండే బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లో వెలుగులోకి వచ్చిన ఆహార కల్తీ ఉదంతాలు, అంతకు ముందు 18 నెలల్లో బహిర్గతమైన అటువంటి మొత్తం ఉదంతాల కంటే చాలా చాలా అధికంగా ఉన్నాయి. మరి ప్రజలు ముండేను ఒక సింహంలా భావిస్తుండడంలో ఆశ్చర్యమేముంది? ఒక సూపర్–కాప్ కథ ఆధారంగా రూపొందిన బాలీవుడ్ సినిమా 'సింఘమ్' ప్రేరణతో ముండేను ఒక నిజ జీవిత సింహం అని ప్రజలు పిలుస్తున్నారు. వినియోగదారుల ఆరోగ్యానికి హాని చేసే కల్తీ ఆహారపదార్థాల విక్రయాన్ని అరికట్టేందుకు ఆయన చేపట్టిన చర్యల పట్ల ప్రజల ప్రతిస్పందనలో ఒక నిజం వెల్లడయింది. నిబంధనలు సరిగా పాటించని వ్యాపార సంస్థలు లైసెన్స్‌లు కోల్పోతామేమోనని భయపడుతున్నాయి. చట్టం తమకు సహాయకారిగా ఉన్నదనే ఆశాభావం ప్రజల్లో నిండుగా ఉదయించింది. ప్రభుత్వం ఎప్పుడో అడగవలసిన ప్రశ్నను ఒక అధికారి ఎట్టకేలకు అడుగుతున్నాడని వారు భావిస్తున్నారు: అసలు మీరు మాకు ఎటువంటి ఆహారాన్ని అందిస్తున్నారు? అనునిత్యం ఫలహారాలు, భోజనాలు ఇంటిలో కాక బయట హోటళ్లలో చేసేందుకు మనం అలవాటు పడిపోయిన రోజులివి. మిఠాయిలు, మాంసాహార వంటకాలకు ఆన్‌లైన్ ఆర్డర్లు ఇవ్వడానికి మనం బాగా అలవాటుపడిపోయాం. అవి భద్రమైనవని మనం విశ్వసిస్తున్నాం, నిరభ్యంతరకరంగా భుజిస్తున్నాం. అయితే ముండే నేతృత్వంలో ఎఫ్‌డీఏ సిబ్బంది నిర్వహిస్తున్న దాడుల్లో ఆహార భద్రతా నిబంధనలు ఎంతగా ఉల్లంఘనకు గురవుతున్నాయో దిగ్భ్రాంతికరంగా తేటతెల్లమవుతోంది. చట్టాలు లేకపోవడం వల్లనా ఈ పరిస్థితి? కాదు. చట్టాలు ఉన్నాయి. వాటిని అమలుపరచకపోవడమే అసలు సమస్య. మరి చట్టాలను అమలుపరుస్తున్న తుకారామ్ ముండే ప్రజలకు ప్రేమాస్పదుడు కావడంలో ఆశ్చర్యమేముంది? ఆయన ఒక అసాధారణ వ్యక్తిగా కనిపిస్తున్నారు. నిబంధనలను సాధారణంగా వక్రీకరించే లేదా పూర్తిగా ఎంపిక చేసిన వాటిని మాత్రమే అమలుపరిచే, అసలు పూర్తిగా ఉపేక్షించే వ్యవస్థలో నిర్భయంగా చట్టాలను ఉపయోగించి సత్పరిపాలనను అందిస్తున్న అధికారి ఒక విప్లవశీలిగా కన్పించడం కద్దు. ముండే విషయంలో జరిగింది ఇదే. తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తున్న అధికారిని ఒక సూపర్ హీరోగా ఎందుకు భావిస్తున్నారు? ముండేకు అత్యున్నతస్థాయి అధికారాలు లేవు. అయినా తన పరిమిత అధికారాల వినియోగంతోనే సింహంగా పేరు పొందారు. పెద్ద మనుషులుగా చలామణీ అవుతున్నవారు వ్యవస్థలోని లోపాలను వాడుకుని తప్పించుకోవడాన్ని నిత్యం చూస్తున్న ప్రజలకు చట్టోల్లంఘనలను ఉపేక్షించని అధికారి ఒక హీరోలా కనిపించడం అసహజమేమీ కాదు. ప్రజా శ్రేయస్సుకై స్వార్థపర శక్తులను ఎదుర్కోవడం ముండేకు ఇదే కొత్త కాదు. తన ఉద్యోగ జీవితం ఆరంభం నుంచీ ఆయన ఈ ధర్మ మార్గంలోనే నడుస్తున్నారు. ఎప్పుడూ ఎక్కడా రాజీపడకపోవడం వల్లే 21 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో 25సార్లు బదిలీ అయ్యారు! ఒక అధికారి తన బాధ్యతల నిర్వహణలో ఎదురయ్యే సంక్లిష్ట పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని ఉద్యోగ సోపానాలను అధిరోహించగలడు. అయితే ఉద్యోగ విధులు నిర్వర్తించడంలో అనివార్యంగా తీసుకోవల్సిన ప్రతి నిర్ణయం విషయంలోనూ దాని పర్యవసానాలు ఎలా ఉంటాయోనని ముందుగా బాగా ఆలోచించవలసిన అగత్యమున్న వ్యవస్థలో నిజాయితీపరుడైన అధికారి మనుగడ సాగించగలగడం చాలా కష్టం. తాను తీసుకోబోయే నిర్ణయంతో ఎవరు ఆశాభంగం చెందుతారు? ఒక రాజకీయవేత్త ఆక్షేపణ తెలుపుతాడా? ధనబలం దండిగా ఉన్న వ్యాపారవేత్త ఎవరైనా అసంతృప్తితో ఫోన్ చేస్తాడా? ఏదైనా ఒక మత వర్గం వారు నిరసనకు దిగుతారా? పలుకుబడి ఉన్న వ్యక్తులు ఉన్నత స్థాయిలో తమకు ఉన్న సంబంధాలను ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉపయోగించుకుంటారా? అసలు నిర్ణయాన్ని పూర్తిగా అమలుపరచకముందే బదిలీ ఉత్తర్వు వస్తుందేమో?! ఇటువంటి ప్రశ్నలు, సందేహాలతో సతమతమవ్వక తప్పని పరిస్థితులలో ఏ అధికారి అయినా దీక్షాదక్షతలతో ఎలా వ్యవహరించగలడు? ప్రభుత్వ వ్యవస్థలు తమ స్వతంత్రతను క్రమంగా కోల్పోతున్నాయి. ఎందుకని? ప్రతి ప్రభుత్వాధికారీ అవినీతిపరుడు అయినందువల్లకాదు. అలా భావించడం ఒక మూస పద్ధతిలో ఆలోచించడమే అవుతుంది. స్వతంత్ర నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షిస్తూ, చెప్పినట్లు చేసేవారిని అందలాలు ఎక్కిస్తున్న ఒక వ్యవస్థ సంబంధిత వ్యక్తులందరికీ ఒక శక్తిమంతమైన సందేశాన్ని పంపుతున్నది. 'స్వతంత్రంగా వ్యవహరించి అపాయాన్ని కొనితెచ్చుకోవద్దు' అని ఒక తీవ్ర హెచ్చరిక చేస్తున్నది. ప్రభుత్వ వ్యవస్థలో తరచూ అతి సులువుగా చేయగలిగే పని... అసలు ఏమీ చేయకపోవడమే. కష్టమైన పని ఏమిటంటే... చేయవలసిన పని చేయడమే!చేయవలసిన పని చేస్తున్నాడు కాబట్టే తుకారామ్ ముండేను ప్రజలు మౌనంగా మెచ్చుకుంటున్నారు. ఆయనకు మద్దతుగా ఒక పెద్ద రాజకీయ ఉద్యమానికి వారు ఉపక్రమించలేదు. ఇది గమనార్హం. తుకారామ్‌కు మరొక ఉన్నత బాధ్యతను అప్పగించాలని ఎవరూ డిమాండ్ చేయడం లేదు. అయితే ముండే నిర్వహిస్తున్న ప్రతి తనిఖీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రచారంలోకి వచ్చినప్పుడు, పేరు ప్రతిష్ఠలు ఉన్న ఒక సంస్థను ఆయన ప్రశ్నించినప్పుడు ప్రజలు ప్రతిస్పందిస్తున్నారు. వారిలో నిబిడీకృతంగా ఉన్న ధర్మాగ్రహం పురిగొల్పిన ప్రతిస్పందన అది, సందేహం లేదు.అవును, ఎట్టకేలకు ఎవరో ఒకరు ఏదో ఒకటి చేస్తున్నారు. భారతీయులు నియమ నిబంధనలను స్వతహాగా ఇష్టపడరని కాదు. వాటి అమలులో పక్షపాతాన్ని వారు కచ్చితంగా ఇష్టపడరు. ఈ సంస్థ ఎవరిది? ఎవరికి ఎవరు తెలుసు? ఆ సంస్థకు ఎంత పలుకుబడి ఉంది? దానిపై చర్య తీసుకుంటే ఏ రాజకీయపక్షం లేదా మత సమూహం అది తమకు వ్యతిరేకంగా తీసుకున్నదేనని నొచ్చుకుంటుంది? అన్న ప్రశ్నలే తలెత్తకూడదు. చట్టం అర్థవంతంగా ఉండాలంటే దానిని నిష్పాక్షికంగా అమలుపరచాలి. అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇదే తుకారామ్ ముండే సంచలనశీలత నిజమైన పాఠం. ఆయన తన బాధ్యతల నిర్వహణలో ఒక సింహంలా వ్యవహరిస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. 'నిజ జీవిత సింహం' అని ఆయనను పిలుస్తున్నారు. అయితే ఈ ప్రశంసే ఆయన కథలో ఆశ్చర్యకరమైన విషయం కాదు. అసలు ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే-- అలాంటి వ్యక్తులే అన్ని అధికార స్థానాలలో ఉండాలని ప్రజలు ఎంతగానో పరితపిస్తుండడమే. ఆహార భద్రత అనేది తుకారామ్ ముండే ఎఫ్‌డీఏ ప్రధానాధికారిగా ఉండడంపై ఆధారపడి ఉండకూడదు. రెస్టారెంట్లు శుచి, శుభ్రత ఉన్న ఆహారాన్ని అందించడమనేది ఒక నిర్దిష్ట అధికారి దాడులు, తనిఖీలు చేస్తున్నాడనే విషయంపై ఆధారపడి ఉండకూడదు. కఠిన వైఖరితో వ్యవహరించే అధికారి ఉన్నప్పుడు మాత్రమే ఆహార కల్తీదారులు భయపడడం జరగకూడదు. ఆ అధికారి బదిలీ అయిన తరువాత కూడా వ్యవస్థ సక్రమంగా పనిచేయాలి. ఇదే ఒక హీరోకు, ఒక వ్యవస్థకు మధ్య వ్యత్యాసం. హీరో ఒక నిర్దిష్ట సమయం లేదా సందర్భంలో మాత్రమే పరిస్థితులను మార్చగలడు. వ్యవస్థ అనేది నిరంతరం నడుస్తుంది. సదా ప్రజాహితంగా నడుస్తుండాలి. అటువంటి వ్యవస్థ ప్రజల దైనిక జీవితాన్ని మెరుగ్గా మార్చివేయగలదు. మన వ్యవస్థలు లేదా సంస్థలు సదా సక్రమంగా పనిచేస్తూ ప్రజల విశ్వసనీయతను పొందగలిగే దాకా ముండే లాంటి వ్యక్తులు అమితంగా ప్రాధాన్యం పొందడమనేది కొనసాగుతూనే ఉంటుంది. తుకారామ్ ముండే తానేదో మానవాతీత కార్యాన్ని నిర్వహిస్తున్నట్టు ఏ కోశానా భావించరు. తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తున్నట్టు మాత్రమే చెబుతారు.

## నకిలీ ఎస్సీ సర్టిఫికెట్లపై సమగ్ర విచారణకు ఆదేశించాలి

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కాడేపాగు అశోక్ ఫిర్యాదు.**



వనపర్తి సెప్టెంబర్ 18: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు గురువారం వనపర్తి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టు కాడేపాగు అశోక్ కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేశారు.ఆయన తన ఫిర్యాదులో పేర్కొంటూ.. ఆత్మకూరు మండలంలో బీసీ–బి కి చెందిన కురువ కులస్తులు అక్రమంగా ఎస్సీ రిజర్వేషన్ పేరుతో నకిలీ కుల ధృవీకరణ పత్రాలు సృష్టించుకొని, ఎంబీబీఎస్ సీట్లు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందుతున్నారనిలి ఆవేదన వ్యక్తం చేశారు.దశాబ్దాలుగా బీసీ–బి గా ఉన్న వీరు, ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం ఒక్కసారిగా ఎస్సీలుగా ఎలా మారారని ప్రశ్నించారు. వీరి తల్లిదండ్రులకు, తాతలకు గతంలో ఏ కులం వర్తించింది? పాత రికార్డులలో వారి కులం ఏమిటి? ఇప్పుడు ఎందుకు ఎస్సీగా మారారు?లి అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.నకిలీ సర్టిఫికెట్లతో నిజమైన దళిత విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, అర్హులైన దళితులకు రావాల్సిన ఉద్యోగాలు, సీట్లను ఈ నకిలీలు కొట్టేస్తున్నారని అన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి స్క్రూటినీ కమిటీతో లోతైన విచారణ జరిపించి, నకిలీ సర్టిఫికెట్లను రద్దు చేసి, దళితులకు న్యాయం చేయాలని కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చినట్లు కాడేపాగు అశోక్ తెలిపారు ఈ కార్యక్రమంలో వనపర్తి డి జె ఎఫ్( డబ్ల్యూ) జిల్లా అధ్యక్షుడు గంధం రవికుమార్ తదితరులున్నారు.

## హమారా ప్రసాద్ కాదు తుమార ఆర్‌ఎస్‌ఎస్ ప్రసాద్



మహబూబాబాద్ జిల్లా (సెప్టెంబర్ 18 వేకువ సమయం ప్రతినిధి) : ఈ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని భగ్గుమన్న దళిత, గిరిజన,విద్యార్థి, ప్రజా సంఘాలు, భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పిత నాయకుడు అంటూ పుస్తకం రాసిన హమారా ప్రసాద్ పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి, అని ప్రజా సంఘాల నాయకులు బి,యస్,పి, రాష్ట్ర అధ్యక్షుడు ధార్ల శివరాజ్, ఎల్ ,హెచ్ ,పి, ఎస్, రాష్ట్ర అధ్యక్షుడు భీమా నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్, లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ ను కించపరుస్తూ , అవమాన పరుస్తూ ప్రసంగాలు చేస్తున్న అమరా ప్రసాద్ పై ఉపా కేసును పెట్టాలంటూ, మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్ వాదులు , గిరిజన , దళిత సంఘాల నేతలు నిరసన, చేయడం జరిగింది.ప్రసాద్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రసాద్ ఫ్లెక్సీ కి చెప్పుతో దేహశుద్ధి చేసిన మహిళలు,వెంటనే ప్రసాద్ ను దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు.ఉపా కేసు నమోదు చేసి వెంటనే శిక్షించాలని గిరిజన సంఘా నాయకులు డిమాండ్, చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన వివిధ సంఘ, నాయకులు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## GHMC కార్మికులకు అండగా ఉంటా - తీన్మార్ మల్లన్న



హైదరాబాద్ : బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా తీన్మార్ మల్లన్నను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్న GHMC కార్మికులు. ఏజెన్సీ వ్యవస్థల వల్ల తమ శ్రమ దోపిడీకి గురవుతోందని, పనికి తగిన వేతనం అందడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి తమను పర్మినెంట్ చేయాలని కోరారు.గత కెసిఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తమ సమస్యలను పరిష్కరించడం లేదని వాపోయారు. కార్మికుల సమస్యలను విన్న మల్లన్న.. "మీకు పూర్తిగా అండగా ఉంటా.. ఏజెన్సీ వ్యవస్థ రద్దు కోసం మీ తరపున పోరాడతా" అని భరోసా ఇచ్చారు.

## పోలీసు ఉద్యోగాల కోసం అప్లై చేసుకున్న నిరుద్యోగ యువతులు యువకులకు పోలీస్ వారి శుభవార్త



దేవరకొండ: నేరడుగొమ్ము: సెప్టెంబర్ 18 (సమయం ప్రతినిధి) : 20/09/2026 నాడు మన నల్లగొండ జిల్లాలో గల పోలీస్ ఉద్యోగాలకు అప్లై చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించబడును, ఇట్టి స్క్రీనింగ్ టెస్ట్ లో పాల్గొని మంచి ప్రతిభ కనబరచిన మొదటి 500 మందిరికి ఉచిత శిక్షణ, నల్లగొండలో మంచి ప్రతిభ కలిగిన గురువులతో శిక్షణ ఇవ్వబడును

నేరేడుగొమ్ము సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.మన నేరడుగోమ్ము మండలంలోని గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు పోలీసు వారు చేసే విజ్ఞప్తి ఏమనగా, ఎవరైతే బయట ప్రైవేటు కోచింగ్ లు, ఫిజికల్ కోచింగ్లు అదేవిధంగా హాస్టల్ కు సంబంధించిన ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతూ పోలీసు ఉద్యోగం కొట్టాలనుకునే కాంక్ష కలిగిన వారు ఇట్టి అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాం.

**గమనిక:–** ఈ ఆదివారం నాడు జరిగే స్క్రీనింగ్ టెస్ట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి అనుకుంటే మన పోలీస్ స్టేషన్ కి వచ్చి చేసుకోవాలి. నాగేంద్రబాబు సబ్ ఇన్స్పెక్టర్‌నేరడుగొమ్ము.

## బి జే వై ఎం జిల్లా మండలాధ్యక్షుల నియామకం బి జే వై ఎం జిల్లా అధ్యక్షులు దిడ్డి మహేష్ అధ్యక్షతనలో

మహబూబాబాద్ జిల్లా (సెప్టెంబర్ 18 వేకువ సమయం ప్రతినిధి); మహబూబాబాద్ భారతీయ జనతా యువ మోర్చా మహబూబాబాద్ జిల్లా శాఖకు సంబంధించి నూతన మండలాధ్యక్షుల నియామకం చేయడం జరిగింది. బి జే వై ఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే, బిజెపి జిల్లా అధ్యక్షుడు, వల్లభు వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లాలోని 15 మండలాలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు దిడ్డి మహేష్ ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది.

**నియమితులైన మండలాల వారీగా అధ్యక్షుల వివరాలు:**

1. మహబూబాబాద్ టౌన్ – పైండ్ల పవన్ కళ్యాణ్, 2. మహబూబాబాద్ రూరల్ – వీరబోయిన సురేష్
3. కేసముద్రం – భుక్యా విజయ్, 4. ఇనుగుర్తి – వంపటి సందీప్, 5. నెల్లికుదురు – పెరుమాండ్ల శివ
6. సాయిగూడూరు – బురుగు సాయి కుమార్, 7. డోర్నకల్ టౌన్ – మల్లం రాజేష్
8. డోర్నకల్ రూరల్ – భుక్యా బాబు రావు, 9. సీరోల్ – బానోత్ పవన్, 10. కురవి – భుక్యా శ్రీకాంత్
11. మరిపెడ టౌన్ – జక్కుల నాగరాజు, 12. మరిపెడ రూరల్ – మారబోయిన నాగరాజు
13. దంతాలపల్లి – అల్లం చంద్రశేఖర్, 14. చిన్నగూడూరు – బెదద మధు, 15. నర్సింహులపేట – పొడుపుగంటి ఆంజనేయులు : ఈ నియామక పత్రం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే, బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంగఠన) చంద్రశేఖర్ కి సమాచారం నిమిత్తం పంపినట్లు జిల్లా అధ్యక్షులు దిడ్డి మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పార్టీ బలోపేతానికి, యువతను సమీకరించడానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. దేశ శ్రేయస్సు కొరకు మనం అందరం కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు.

## ఏపీకి వర్ష సూచన.. రానున్న మూడు గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు

(సమయం ప్రతినిధి) : రాగల మూడు గంటల్లో ఏపీలో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ప్రకటించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ మేరకు శ్రీకాకుళం, మన్యం, పోలవరం, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీని దృష్ట్యా ఆయా జిల్లావాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా.. విజయవాడ పరిసర ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించింది.

## మొదట ఓట్ చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో వచ్చే నెల 6న జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ పేరు, పువ్వులు–గడ్డి గుర్తును ఈసీ తాత్కాలికంగా ఫ్రీజ్ చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. 'మొదట ఓట్లను చోరీ చేశారు. తర్వాత ప్రభుత్వాలను చోరీ చేశారు. ఇప్పుడు పార్టీని దొంగిలిస్తున్నారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. దేశంలో ప్రజాస్వామ్యం దిగజారిపోతోందనడానికి తాజా పరిణామాలు నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ముందుగా బీజేపీ, ఎన్నికల సంఘం చేతులు కలుపుతాయని, తర్వాత పార్టీల గుర్తులను తొలగిస్తారని ఆయన మండిపడ్డారు. గతంలో శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ విషయంలోనూ ఇలాగే జరిగిందన్నారు.

**ప్రజల తీర్పును ఈసీ కాలరాస్తున్నది..**

ప్రజలు ఇచ్చిన తీర్పును కాపాడాల్సిన రాజ్యాంగబద్ధ బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని, కానీ.. అందుకు విరుద్ధంగా ప్రజల తీర్పును మార్చే శక్తులకు ఈసీ సహకరిస్తోందని రాహుల్ విమర్శించారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని కోరుకునే ప్రతి పార్టీ, ప్రతి ఓటరు కోసం తాము పోరాడుతున్నామని పేర్కొన్నారు. కాగా.. గురువారం రాత్రి జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల్లో పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్, రెజినగర్ ఉప ఎన్నికల్లో టీఎంసీ పేరు, పువ్వులు–గడ్డి గుర్తును ఉపయోగించరాదని టీఎంసీని ఎన్నికల సంఘం ఆదేశించింది. మమతా బెనర్జీ వర్గం, బెంగాల్ ప్రతిపక్ష నేత రితబ్రత బెనర్జీ వర్గం రెండూ టీఎంసీ పేరుతోనే అభ్యర్థులను బరిలోకి దించాయి.

**ప్రధానికి జ్ఞానేశ్ కుమార్ బర్త్‌డే గిఫ్ట్..**

ఎన్నికల సంఘం విధించిన గడువు శుక్రవారం ఉదయం 11 గంటలకు ముగియడానికి ముందు మమతా బెనర్జీ వర్గం ప్రత్యామ్నాయ పార్టీ పేరు, గుర్తును సమర్పించింది. అయితే, ఎన్నికల సంఘం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుపై మమత వర్గం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతకుముందు గురువారం కాంగ్రెస్ కూడా ఈసీ చర్యను తీవ్రంగా వ్యతిరేకించింది. టీఎంసీ గుర్తును కాలరాయడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అర్ధరాత్రి పుట్టినరోజు కానుక సమర్పించారని విమర్శించింది.

## వెన్యూ ఉద్యోగుల సమస్యలపై మంత్రి అనగాని హామీ

(సమయం ప్రతినిధి) : రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించారు. వీఆర్వోలు, వీఆర్ఏలు, సర్వేయర్ల సమస్యల పరిష్కారానికి త్వరలోనే ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల నేతలతో చర్చించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు.. వారి డిమాండ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని మంత్రి వెల్లడించారు. వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయడంతో పాటు గతంలో నిలిపివేసిన డీఏలను తిరిగి కొనసాగించాలని రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ రవీంద్రరాజు మంత్రిని కోరారు. సర్వేయర్ల పే స్కేల్ పెంచాలని, వారికి డైలీ, ట్రావెల్ అలవెన్స్ సౌకర్యాలు కల్పించాలని ఉద్యోగ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఇప్పటికే వీఆర్ఏలు ఉద్యమం చేపట్టారని.. సర్వేయర్లు సహాయ నిరాకరణకు సిద్ధమవుతూ నోటీసులు ఇచ్చారని రవీంద్రరాజు తెలిపారు. వీఆర్వోలు కూడా ఉద్యమానికి సిద్ధమవుతున్నారని వెల్లడించారు. సమస్యలు మరింత తీవ్రం కాకముందే ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం చూపాలని జేఏసీ నేతలు మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి అనగాని.. ఉద్యోగ సంఘాలతో చర్చించిన అనంతరం డిమాండ్లపై త్వరలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్





మహబూబాబాద్ జిల్లా (సెప్టెంబర్ 18 వేకువ సమయం ప్రతినిధి): శుక్రవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎం.పీ.పీ.ఎస్), కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించి, వారి సబ్జెక్టుల పరిజ్ఞానాన్ని, చదివే-రాసే నైపుణ్యాలను మరియు అభ్యాస సామర్థ్యాలను కలెక్టర్ స్వయంగా పరీక్షించి, ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. లీప్ ప్రోగ్రామ్ ద్వారా ఇంగ్లీష్ భాషా నైపుణ్యాల పెంపు కార్యక్రమాన్ని పాఠశాలలో అమలు చేయకపోవడంతో సంబంధిత ఎం.ఈ.ఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించేలా "ఆక్టివ్ పార్టిసిపేట్" (చురుకైన భాగస్వామ్యం) పద్ధతుల ద్వారా బోధన అందించాలని కలెక్టర్ అధికారులను మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులను స్వయంగా భాగస్వాములను చేస్తూ భాషా నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. పాఠశాల ఆవరణ, తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణను నిరంతరం శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని, విద్యార్థుల ప్రగతి నివేదికలను తనిఖీ చేసి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం దోర్నకల్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి వారి చదువు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం, రికార్డులను పరిశీలించి వారి విద్యా నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఉపాధ్యా యులు పాఠ్యాంశాలను వివరంగా అర్థ మయ్యే పద్ధతిలో పాఠాలు భోదించాలని, ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించే విధంగా ప్రతి అంశాన్ని వివరంగా వివరించాల న్నారు. వారి ఉన్నత చదు వుల లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని ప్రోత్సహించారు. ఈ తనిఖీ లో ఇంచార్జ్ డి.ఈ.ఓ ఎం. శ్రీరాములు, జి.ఈ.సి.ఓ గాయత్రి, ఎం.ఈ.ఓ అంగోత్ లక్ష్మా, కె.జి.బి.వి స్పెషల్ అధికారి షేక్ మున్ని, దోర్నకల్ ఎం.ఆర్.ఓ రాఘవ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మెన్ మాద లావణ్య, శ్రీనివాస్, మునిసిపాలిటీ మేనేజర్ నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 9 గంటలకే వైన్ షాప్







మహబూబాబాద్ జిల్లా (సెప్టెంబర్ 18 వేకువ సమయం ప్రతినిధి) : "మహబూబాబాద్‌లో కొన్ని వైన్ షాపులు నిర్ణీత సమయానికి ముందే, ఉదయం 9 గంటల సమయంలో తీరుతున్నారు. నిబంధనల ప్రకారం షాపులు నిర్ణీత సమయాల్లోనే నిర్వహించాలనీ, ముందుగానే తెరవడంపై ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉదయం 9 గంటలకే మద్యం అందుబాటులోకి రావడం వల్ల ఉదయాన్నే మద్యం సేవించే వారి సంఖ్య పెరిగి కుటుంబాలపై సామాజిక జీవితంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మీ నరసింహ వైన్స్ బాలాజీ వైన్స్ లో రూ.20 ధర ఉన్న థమ్సప్ బాటిల్‌కు రూ.25 వసూలు చేస్తున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. అలాగే పలు వైన్స్ షాప్ లో చల్ల పానీయాలపై ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ గా తీసుకుంటున్నరు. అలాగే నిర్ణయత సమయం కంటే ముందుగానే తెలుస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. "తెలంగాణ ఎక్సైజ్ శాఖ అధికారిక నిబంధనల్లో ఇతర ప్రాంతాల్లోని ా4 లిక్కర్ షాపులకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వ్యాపార వేళలు పేర్కొనబడ్డాయి. వ్యాపార వేళలు ఉల్లంఘిస్తే ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం చర్యలు / ఫీజులు విధించే అవకాశముంది." అని పేర్కొన్నారు. ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి షాప్ ప్రారంభ సమయం, విక్రయ విధానం, బిల్లులు సంబంధిత రికార్డులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమా కాదా అనేది అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి స్పష్టత ఇవ్వాలి. నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ మార్గం కల్పించాలి - ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో గొంతు ఎత్తాలి

**కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి.**
**తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.**

సూర్యపేట, జిల్లా సెప్టెంబర్ 18 : హైదరాబాదు నుండి సూర్యాపేట మీదుగా అమరావతికి బుల్లెట్ ట్రైన్ మార్గం కల్పించాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుల్లెట్ ట్రైన్ కు మార్గం కల్పించాలని కోరుతూ సూర్యాపేట బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గత నెల రోజులుగా సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తున్నప్పటికీ కేంద్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరిని వీడి సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట మీదుగా ట్రైన్ సౌకర్యం కల్పిస్తే హైదరాబాద్ విజయవాడ,అమరావతి నగరాలకు మధ్యలో ఉన్న సూర్యాపేట ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పుకొచ్చారు. సూర్యాపేట ప్రాంతానికి బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పిస్తే పట్టణాభివృద్ధి తో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు, రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ పార్లమెంటులో, అసెంబ్లీలో ఈ ప్రాంత ప్రజల పక్షాన ట్రైన్ సౌకర్యం కల్పించాలని గొంతు ఎత్తాలని, అవసరమైతే రాజీనామాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రం లో బైక్ ర్యాలీ నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి , ఖమ్మంపాటి అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షులు అయితగాని మల్లయ్య గౌడ్ జిల్లా గౌరవ అధ్యక్షులు, దేవత్ కిషన్ నాయక్, జిల్లా గౌరవ సలహాదారుడు, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, కొత్తపెల్లి వెంకన్న, బానోతు జానీ నాయక్, నిలయ, మారయ్య, పట్టేటి కిరణ్, సారంగ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ జ్యోతి ప్రజా జీవితం చిరస్మరణీయం

**చాయదేవి.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు.**
**జ్యోతి మరణం అత్యంత విచారకరం.**
**ప్రేమ్ పావని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు.**

అమరచింత : కామ్రేడ్ జ్యోతి ప్రజా జీవితం చిరస్మరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఛాయాదేవి అన్నారు.శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో ఇటీవల ఆకస్మిక మరణం చెందిన కామ్రేడ్ జ్యోతి చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఛాయాదేవి, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్,ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రేమ్ పావని,ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ లు పూలమాలలు వేసి నివాళులర్పించి,సిపిఐ జిల్లా కార్యదర్శి కే. విజయరాముని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:- విజయ రాములు నిర్బంధాల ముల్లా పోరుబాటలో జ్యోతి అడుగులేసిందని అన్నారు. జ్యోతి ఎంతో ఆదర్శవంతమైన జీవితం గడిపారని, కమ్యూనిస్టు విలువలకు సిద్ధాంతాలకు కట్టుబడి కడవరకు జీవించదని అన్నారు. పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం సాధించిన ఈరోజు సుఖ పడలేదని పిల్లలు ఇప్పటికే స్కూల్ స్థాయిలోనే చదువుతున్నారని జ్యోతి పిల్లల పాలన పాలన కూడా చూసుకోలేని



ఆకస్మిక మరణం ఎంతో బాధాకరమని అన్నారు. విజయ రాములు మనో ధైర్యంతో ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి.కుతూబ్, సిపిఐ నాయకులు, కుటుంబ సభ్యులు లక్ష్మీనారాయణ, ఆర్.ఎన్.కుమార్, గీత పద్మావతి,శారద,భారతి, స్టాలిన్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సంతాప ప్రకటన



కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి తండ్రి బీరం లక్ష్మారెడ్డి గారి మృతి పట్ల మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ గారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. లక్ష్మారెడ్డి గారు పలుమార్లు సింగిల్ విండో అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజలకు, రైతాంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన మరణం బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని, లక్ష్మారెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ఐటీఐ కళాశాలల్లో 4వ దశ వాక్-ఇన్ ఆన్‌లైన్ ప్రవేశాలు ప్రభుత్వ ఏ.టీ.ఐ/ఏ.టీ.సీ ప్రిన్సిపాల్ శ్రీ బి. ఓంకార్



మహబూబాబాద్, జిల్లా (సెప్టెంబర్ 18 వేకువ సమయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఏ.టీ.ఐ/ఏ.టీ.సీ మరియు అన్ని ప్రైవేట్ ఐటీఐలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను వివిధ ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి 4వ దశ వాక్-ఇన్ ఆన్‌లైన్ అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఏ.టీ.ఐ/ఏ.టీ.సీ ప్రిన్సిపాల్ బి. ఓంకార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ: 16-09-2026 నుండి 22-09-2026 వరకు (చివరి రోజు మధ్యాహ్నం 1:00 గంటల వరకు మాత్రమే ఆన్‌లైన్ దరఖాస్తు నమోదుకు అవకాశం ఉంటుందని,10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు సంబంధిత ట్రేడ్లలో ప్రవేశం పొందవచ్చునని అన్నారు.అభ్యర్థులు తేదీ 01-08-2026 నాటికి కనీసం 14 సంవత్సరాల వయస్సు పూర్తి చేసి ఉండాలని అన్నారు. అభ్యర్థులు ముందుగా iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ మరియు దరఖాస్తు చేసుకోవాలని, నింపిన దరఖాస్తు ఫారంతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకుని సంబంధిత ఐటిఐ, కి హాజరు కావాలని అన్నారు. ప్రతిరోజూ ఉదయం 11:00 గంటలోపు సంబంధిత ఐటీఐలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను మాత్రమే అదే రోజు జరిగే వాక్-ఇన్ అడ్మిషన్‌కు అర్హులుగా పరిగణిస్తారన్నారు. ఖాళీగా ఉన్న సీట్ల వివరాలను రోజువారీగా వెబ్‌సైట్/కళాశాలలో అప్‌డేట్ చేయడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకు ఆసక్తి ఉన్న ట్రేడ్లలో ప్రవేశాలు పొందాలని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా కోరారు.

## ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

దేవరకొండ: సెప్టెంబర్ 18 (సమయం ప్రతినిధి) : అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో త్వరలో నిర్వహించనున్న పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ), పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో పోటీ పడుతున్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన 500 మంది నిరుద్యోగ యువతి, యువకులను ఎంపిక చేసి, నల్లగొండ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో వారికి ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థులకు పోలీస్ నియామక పరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన శారీరక దారుఢ్య శిక్షణ (ఫిజికల్ ట్రైనింగ్), రాత పరీక్షకు సంబంధించిన సిలబస్‌పై బోధన, మాక్ టెస్టులు, పరీక్షా విధానంపై అవగాహన, నిపుణుల మార్గదర్శకత్వం తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే ఎంపికైన అభ్యర్థులకు వసతి, భోజన సౌకర్యాలను కూడా ఉచితంగా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన శిక్షకులు, నిపుణుల ఆధ్వర్యంలో అభ్యర్థులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ అందిస్తూ, రాత పరీక్షతో పాటు ఫిజికల్ ఈవెంట్లలో కూడా మెరుగైన ప్రతిభ కనబరిచేలా అభ్యర్థులను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలనుకునే అభ్యర్థులు కింది గూగుల్ ఫామ్ లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు: https://forms.gle/Ha8ZK33Y1emVCKmx6 అలాగే ఎస్ఐ/కానిస్టేబుల్ నియామక ప్రక్రియకు దరఖాస్తు చేసుకున్న Part-I Application Form ప్రతిని వెంట తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులు తేది 20-09-2026 ఆదివారం ఉదయం 9.00 గంటలకు ముందు గానే క్రింది కేంద్రాల్లో సంబంధిత సబ్ డివిజన్ అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకుని,స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావాలనీ జిల్లా ఎస్పీ సూచించారు. నల్లగొండ సబ్ డివిజన్ అభ్యర్థులు: ఎన్.జి. కళాశాల, నల్లగొండ మిర్యాలగూడ సబ్ డివిజన్ అభ్యర్థులు: మీనా ఇంజినీరింగ్ కళాశాల, మిర్యాలగూడ దేవరకొండ సబ్ డివిజన్ అభ్యర్థులు:కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మీనాక్షి సెంటర్స్, డిండి క్రాస్ రోడ్ నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ అందిస్తున్న ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొంది పోలీస్ ఉద్యోగం సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆకాంక్షించారు. ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో వివరాలు అడిగి తెలుసుకోగలరని తెలిపారు.

# ఒకవైపు సఖి అవగాహన.. మరోవైపు టీచర్ల ఫోన్ వ్యవహారం

**మహబూబాబాద్ జిల్లా (సెప్టెంబర్ 18 వేకువ సమయం ప్రతినిధి) :** పిల్లల భవిష్యత్తు, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై నిపుణులు ఎంతో ఓపికగా అవగాహన కల్పిస్తుంటే.. కార్యక్రమానికి హాజరైన కొందరు ఉపాధ్యాయులు మాత్రం సెల్‌ఫోన్లలో నిమగ్నమై కనిపించడం చర్చనీయాంశంగా మారింది. ఉపాధ్యాయులే ఇలా వ్యవహరిస్తే విద్యార్థులు వారి నుంచి ఏం నేర్చుకుంటారంటూ పలువురు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామాలపాడు గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ, జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని మహిళా సాధికారత కేంద్రం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి వన్‌స్టాప్ సెంటర్ల సమన్వయంతో 'బాల్య వివాహాల దుష్ప్రభావాలు' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది చెన్న మల్లారెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ రాజకృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని తెలిపారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకముందు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని వివరించారు. బాల్య వివాహాలకు పాల్పడినవారు, సహకరించినవారు, ప్రోత్సహించినవారు ఎదుర్కొనే చట్టపరమైన చర్యలు, జరిమానాలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం కింద కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాల్సిన అవసరం, సైబర్ నేరాల నుంచి రక్షణ, సామాజిక మాధ్యమాలు, స్మార్ట్‌ఫోన్లను జాగ్రత్తగా వినియోగించడంపై విద్యార్థులకు సూచనలు చేశారు. న్యాయపరమైన సలహాలు, సూచనల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 15100కు ఫోన్ చేయవచ్చని న్యాయవాది చెన్న మల్లారెడ్డి తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ సమన్వయకర్త వెంకటేష్ గౌడ్ కోరారు. మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త మహేశ్వరి మాట్లాడుతూ మహిళలు, దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు.




దివ్యాంగులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కోసం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, లింగ సమానత్వ నిపుణురాలు నలమస అరుణ, చైల్డ్ హెల్ప్‌లైన్ అధికారులు, గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఉస్మాన్, పాఠశాల ప్రిన్సిపల్, బోధన సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమాల ఉద్దేశ్యం విద్యార్థులకు మంచి సందేశం అందించడమేనని, అందులో పాల్గొనే ఉపాధ్యాయులు కూడా ఆదర్శంగా ఉండాలని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

## రైస్ మిల్లర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### మిల్లుల మూతతో ఉపాధి కోల్పోతున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి: సీఐటీయూ



వేకువ సమయం సెప్టెంబర్ 18 కీసర ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లులు నిరవధికంగా మూతపడటంతో వాటిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, మిల్లుల కార్యకలాపాలు పునఃప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు కార్మికుల జీవనోపాధిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ.. సీఎంఆర్ బకాయిల రికవరీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం, సివిల్ సప్లైస్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ అధికారులు మిల్లులపై నిర్వహిస్తున్న తనిఖీలు, దాడులపై మిల్లర్లలో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం కఠిన చర్యలకు పాల్పడటం వల్ల పరిశ్రమ కార్యకలాపాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

**98 శాతం మిల్లర్లను ఒకే కోణంలో చూడొద్దు**

గత పదేళ్లలో సీఎంఆర్‌కు సంబంధించి కేవలం 2 శాతం లోపే డిఫాల్ట్ జరిగినట్లు మిల్లర్లు చెబుతున్నారని, మిగిలిన 98 శాతం సక్రమంగా పనిచేసిన సందర్భాలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని నర్సింగరావు కోరారు. కొద్దిమంది మిల్లర్ల వ్యవహారాల ఆధారంగా మొత్తం రైస్ మిల్లింగ్ పరిశ్రమను అనుమానాస్పదంగా చూడటం సరికాదన్నారు. ధాన్యం ప్రాసెసింగ్, నిల్వ సమయంలో తేమ, నూక శాతం తదితర కారణాలతో సహజంగా ఏర్పడే 18-20 శాతం వరకు భౌతిక నష్టాన్ని ప్రభుత్వం శాస్త్రీయంగా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. మిల్లింగ్ ప్రక్రియలో వాస్తవంగా ఎదురయ్యే నష్టాలను పరిగణనలోకి తీసుకోకుండా బకాయిలను లెక్కించడం మిల్లర్లపై అదనపు ఆర్థిక భారం మోపే పరిస్థితికి దారితీస్తుందని పేర్కొన్నారు.

**నిలిచిపోయిన రాయితీలు విడుదల చేయాలి**

రైస్ మిల్లింగ్‌కు సంబంధించిన నిలిచిపోయిన రాయితీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. మిల్లులు మూతపడితే దాని ప్రభావం యాజమాన్యాలకే పరిమితం కాదని, మిల్లుల్లో పనిచేసే కార్మికులు, హమాలీలు, డ్రైవర్లు, లోడింగ్-అన్‌లోడింగ్ సిబ్బంది, ఇతర అనుబంధ రంగాలపై కూడా పడుతుందని నర్సింగరావు తెలిపారు. రోజువారీ కూలీ, వేతనాలపై ఆధారపడి జీవించే కార్మికులకు మిల్లుల మూసివేతతో కుటుంబ పోషణ భారంగా మారుతోందని అన్నారు. ప్రభుత్వం కార్మికుల ఉపాధి కోణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

**చర్చల ద్వారా పరిష్కారం చూపాలి**

సీఎం ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సివిల్ సప్లైస్ శాఖలో అక్రమాలను అరికట్టేందుకు తనిఖీలకు ముందు అధికారుల ఎంపికలో ర్యాండమైజేషన్ (ర్యామీ) వంటి విధానాలను ప్రవేశపెట్టిందని నర్సింగరావు పేర్కొన్నారు. సీఎంఆర్ బకాయిల వసూళ్ల విషయంలో మిల్లర్ల నుంచి వచ్చే ఒత్తిళ్లను సహించబోమని, సమగ్ర విధానాన్ని రూపొందిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయితే, మిల్లర్ల సమస్యలు, రైతుల ప్రయోజనాలు, కార్మికుల ఉపాధి వంటి అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి రైస్ మిల్ యాజమాన్యాలతో వెంటనే చర్చలు జరిపి, వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన విధానాన్ని రూపొందించాలని సీఐటీయూ కీసర మండల కమిటీ తరఫున బంగారు నర్సింగరావు డిమాండ్ చేశారు. రైస్ మిల్లింగ్ రంగం స్తంభిస్తే దాని ప్రభావం రైతుల నుంచి కార్మికుల వరకు మొత్తం సరఫరా వ్యవస్థపై పడే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

## కీసరలో STU(TS) 80 వసంతాల వైభవోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ




వేకువ సమయం సెప్టెంబర్ 18 కీసర ప్రతినిధి : కీసర: కీసర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS)లో స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ (STU-T S) 80 వసంతాల వైభవోత్సవాల గోడపత్రికను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు చందర్, కీసర మండల అధ్యక్షుడు సునీల్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలు శైలజ, మండల ఉపాధ్యక్షుడు వంశీధర్, సోదర సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 1946లో స్వాతంత్ర్యానికి పూర్వమే ఏర్పడిన సంఘం, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సర్వీస్ నిబంధనలు, డీఏ, పీఆర్సీ తదితర అంశాల సాధనకు సుదీర్ఘంగా కృషి చేసిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించడంలో సంఘం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ నెల 27న నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో నిర్వహించనున్న 80 వసంతాల వైభవోత్సవాలకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సంఘ మండల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలే అమరులకు నివాళులు

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు.తక్కలపల్లి శ్రీనివాస్రావు,ఈ.టి.నరసింహ, సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాముల పరామర్శించి, జ్యోతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సిపిఐ నేతలు,ప్రజాసంఘాల నాయకులు**




మక్తల్ : ప్రజా ఉద్యమాలే అమరులకు ఘన నివాళులు అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కలపల్లి శ్రీనివాసరావు ఈ.టి.నరసింహులు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి సతీమణి కామ్రేడ్ జ్యోతి చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, ఈ.టి.నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వర్గ సభ్యులు కలవేన శంకర్,ఎం.బాల నరసింహ, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె. నరసింహ లు శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం విజయరాముల కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు. అనంతరం ఈనెల 20వ న అమరచింతలో జరగనున్న జ్యోతి సంస్మరణ సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తక్కలపల్లి శ్రీనివాసరావు, ఈ.టి నరసింహులు మాట్లాడుతూ:- సొంత లాభం కొంతమానుకొని పొరుగువారికి తోడ్పడమనే సూక్తిని అనుసరించి కామ్రేడ్ కే.విజయరాములు చిన్నతనం నుండే ప్రజల పట్ల అమితమైన ప్రేమతో ప్రజా సమస్యలపై ఎర్రజెండా ఎత్తుకొని వీరోచిత పోరాటాలు నడిపారని అన్నారు. అలాంటి ప్రజా ఉద్యమాల నేతకు బలం చేకూరే విధంగా జ్యోతి జీవితాంతం ఆదర్శ విప్లవ భావజాలానికి అనుగుణంగా నడుచుకోవడం ఎంతో గర్వకారణమని అన్నారు. నేటి రంగుల ప్రపంచంలో స్వార్థపూరిత కోరికల రెక్కలు కట్టుకొని పరిగెడుతున్న నేటి ఆధునిక యుగంలో కూడా అనువంత స్వార్థం లేకుండా కష్టపడి కుటుంబాన్ని సాధుతూ ప్రజల బాగోగులు విజయరాములు దంపతుల జీవిత ఎజెండగా పెట్టుకొని ప్రజా ఉద్యమాలలో నిమగ్నం కావడం ఎంతో త్యాగమని అన్నారు. జ్యోతి మరణం యావత్ కమ్యూనిస్టు పార్టీ నాయకులను కలవర పెట్టిందని విజయ రాములు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నేత సి.నరసింహ శెట్టి, అమరచింత మండల కార్యదర్శి ఏ.అబ్రహం, సిపిఐ నాయకులు కథలప్ప, లక్ష్మీనారాయణ, ఆర్.ఎన్.కుమార్,ఎం. రఘు, బాలస్వామి కురుమూర్తి గీత పద్మమ్మ శారద భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి కులం ఏంతో వారికీ అంత వాటా బహిరంగ పంచాయతీ (సభ) ను విజయవంతం చేయండి



మహబూబాబాద్ జిల్లా (సెప్టెంబర్ 18 వేకువ సమయం ప్రతినిధి):రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆదేశానుసారం నెల్లికుదురు మండల కేంద్రం లో ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో , బీసీ ఎస్సీ ఎస్టీ- జేఏసీ ఆధ్వర్యంలో తేది:27.09.2026 ఆదివారం మధ్యాహ్నం 12.గం.లకు ఉమ్మడి లివరంగల్ జిల్లా కేంద్రంలో హంటర్ రోడ్" డీ" కన్వెన్షన్ హన్మకొండ లో ఎవరి కులం ఎంతో వారికంత వాటా బహిరంగ పంచాయతీ (సభ) కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. నెల్లికుదురు బీసీ ఎస్సీ ఎస్టీ- జేఏసీ, మండల కన్వీనర్ వరిపెల్లి ఉప్పలయ్య రజక ఆధ్వర్యంలో.... ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ ముంజాల రాజేందర్ గౌడ్, కో కన్వీనర్ గండి వీరేందర్ గౌడ్, డీఎస్పీ జిల్లా ఇంచార్జ్ రాంపక సుధాకర్ పాల్గొన్నారు.ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ,,, నెల్లికుదురు మండలం లో ఉన్న అన్ని కులాలు వారి జనాభా థామాషా ప్రకారం వారికంత వాటా రావాలని అన్ని కులాల నుండి స్వచ్ఛందశీగా సొంత వాహనాలు ఏర్పాటు చేసుకొని వచ్చి ఈ బహిరంగ పంచాయతీ సభను విజయవంతం చేయాలనీ మహబూబాబాద్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ- జేఏసీ కన్వీనర్ ముంజాల రాజేందర్ గౌడ్ పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రా సాధన కోసం అన్ని కులాలు ఏ విధంగానైతే పాల్గొన్నారో ఇప్పుడు మన హక్కుల రాజకీయా వాటా కోసం ఆ విధంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సాధించుకున్న తెలంగాణలో సబ్బండ కులాల వాటా కోసం పోరాడాల్సిన సమయం వచ్చింది కావున అన్ని కులాల ప్రతినిధులు మరియు నాయకులు అందరు పాల్గొనాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల మౌనెందర్ నాయీ బ్రాహ్మణ,. విజయ్ యాదవ్,ఏ. వెంకటేశ్వర్లు పూసల,కొమ్ము మల్లయ్య మహారాజ్. కె. వీరయ్య, వాళ్ళు. యాదగిరి ముదిరాజ్, పి. లింగము ర్తి గౌడ్, డి. మల్లయ్య యాదవ్, వరిపెల్లి పూర్ణచ్చందర్, రత్నాపురపు యాకయ్య రజక, బండారి సారంగం వంశ రాజులూ. ముసిపట్ల నగేష్ మహారాజ్, ఇరి కృష్ణ మహారాజ్, హే చ్. శుభన్ మహారాజ్. రమణ పద్మశాలి. గుండెపాక ప్రశాంత్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు: ప్రత్యేక పూజలు నిర్వహించిన రామావత్ రవీంద్ర కుమార్, నేనావత్ కిషన్ నాయక్



దేవరకొండ, సెప్టెంబర్ 18 (సమయం ప్రతినిధి) : దేవరకొండ నియోజక వర్గంలో గణేష్ చవితి నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు గణేష్ మండపాలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజాలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ హాజరయ్యారు.ముఖ్య విశేషాలు: గణేష్ మండపాల వద్ద శోభాయమానంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో నాయకులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. మండప నిర్వాహకులు, స్థానిక ప్రజలు మరియు భక్తులు నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు గణేష్ చవితి ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గాజుల అభినవ్ కుటుంబాన్ని పరామర్శించిన దేవేందర్ నాయక్

దేవరకొండ: సెప్టెంబర్ 18 (సమయం ప్రతినిధి సమయం ప్రతినిధి): రోడ్డు ప్రమాదంలో గాజుల రాజేష్ కుమారుడు గాజుల అభినవ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో పాటు పలువురు పెద్దలతో కలిసి మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్ . కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈ సందర్భంగా అభినవ్ చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని, అభినవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# బీసీ రాజ్యాధికార యాత్రలో పనగట్ల చక్రపాణి గౌడ్

**బీసీ రాజ్యాధికారమే లక్ష్యం.. గోల్కొండ ఖిలా నుంచి ఉద్యమ శంఖారావం**
**తీన్మార్ మల్లన్న వెంట అడుగులో అడుగు వేస్తున్న పనగట్ల చక్రపాణి గౌడ్, సింగం అరుణ్ పటేల్**



వేకువ సమయం సెప్టెంబర్ 18 కీసర ప్రతినిధి : బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న చేపట్టిన రాష్ట్రవ్యాప్త బీసీ రాజ్యాధికార యాత్ర కొనసాగుతోంది. గోల్కొండ ఖిలా నుంచి ప్రారంభమైన ఈ యాత్రలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టీఆర్పీ అధ్యక్షుడు పనగట్ల చక్రపాణి గౌడ్, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం అరుణ్ పటేల్ తీన్మార్ మల్లన్న వెంట పాల్గొంటున్నారు. 14 వేల కిలోమీటర్ల రాష్ట్రవ్యాప్త పాదయాత్ర ద్వారా బీసీల రాజకీయ, సామాజిక అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. బీసీల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచడం, జనాభా ప్రాతిపదికన తగిన ప్రాతినిధ్యం, హక్కులు, అవకాశాల కోసం ప్రజల్లో చైతన్యం కల్పించడమే యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

**బీసీ యువత, మహిళలను ఉద్యమంతో అనుసంధానం**

ఈ సందర్భంగా పనగట్ల చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ.. గోల్కొండ ఖిలా నుంచి ప్రారంభమైన బీసీ రాజ్యాధికార యాత్ర బీసీల రాజకీయ చైతన్యానికి నాంది అని అన్నారు. బీసీ రాజ్యాధికార సాధన కోసం తీన్మార్ మల్లన్న చేపట్టిన ఉద్యమంలో తన వంతు బాధ్యతను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తానని తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో బీసీ యువత, మహిళలు, ఉద్యోగులు, కార్మికులను ఉద్యమంతో అనుసంధానం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం, హక్కులు, అవకాశాలు దక్కే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.

**ప్రజాస్వామ్య పోరాటంలో భాగస్వామ్యం**

రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం అరుణ్ పటేల్ మాట్లాడుతూ.. బీసీ రాజ్యాధికార సాధన కోసం జరిగే ప్రతి ప్రజాస్వామ్య పోరాటంలో ముందుండి భాగస్వామ్యం అవుతామని స్పష్టం చేశారు. బీసీల సమస్యలు, వారి రాజకీయ భాగస్వామ్యం, సమాన అవకాశాల అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యాత్రను విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. గోల్కొండ ఖిలా నుంచి ప్రారంభమైన యాత్ర రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మీదుగా కొనసాగనున్న నేపథ్యంలో బీసీ వర్గాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, ఆయా ప్రాంతాల్లో ప్రజలతో సమావేశాలు నిర్వహించడం, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై చర్చించడం యాత్రలో భాగంగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌ని సన్మానించిన దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిజ్వారం ఎస్.తిరుమలేష్

**జిల్లా ఉప సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్**
**రేపల్లె దళిత రంగముని కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు కృతజ్ఞతలు**
**ఎస్.తిరుమలేష్ దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు**



జోగులాంబ గద్వాల సెప్టెంబర్ 18: గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా ఉన్నతాధికారుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిజ్వారం ఎస్.తిరుమలేష్,జిల్లా ఉపసర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పాల్వాయి ఎస్. రంజిత్ కుమార్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్. తిరుమలేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రేపల్లె గ్రామంలోని దళిత రంగముని కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సమక్షంలో ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించినందుకు ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించడంతో పాటు,వారికి పూర్తి రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వీరితో మాట్లాడుతూ.. తప్పకుండా దళిత రంగముని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు.

# సరేనా పేపర్ నిబంధనలు పాటించకపోతే తప్పదు భారీ మూల్యం



మహబూబాబాద్ జిల్లా (సెప్టెంబర్ 18 వేకువ సమయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా రవాణా అధికారి శంకర్ నాయక్, ఆదేశాల మేరకు మరిపెడ మండలంలో శుక్రవారం ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు రహదారి నిబంధనలు పాటిస్తూ ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆటోలను నడిపే సమయంలో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్, ఇన్సూరెన్స్ తదితర ధ్రువపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, అవగాహన కల్పించారు. వాహనానికి సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని, అతివేగం, ఓవర్‌లోడింగ్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రయాణికుల సామర్థ్యానికి మించి వ్యక్తులను ఎక్కించుకోకుండా నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులను మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనం బ్రేకులు, టైర్లు, లైట్లు తదితర ముఖ్యమైన భాగాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, రాత్రివేళల్లో వాహన లైట్లు సక్రమంగా పనిచేస్తున్నాయో నిర్ధారించుకోవాలని తెలిపారు. ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించడంతో పాటు, రహదారిపై ఇతర వాహనదారుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని ఆటోలను నడపాలని సూచించారు. ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సహకరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖాసీం సాహెబ్, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి, విజయ శాంతి, సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి పాల్గొన్నారు.

# జ్యోతి మరణం మహిళా ఉద్యమానికి తీరని లోటు

**విజయ రాములు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి**




అమరచింత : తీవ్రమైన అనారోగ్యంతో ఇటివల మృతి చెందిన కామ్రేడ్ జ్యోతి చిత్రపటానికి భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన(నల్లగొండ),ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్.జ్యోతి(వరంగల్), మహిళా సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు కళావతి (ఖమ్మం), మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతాదేవి శుక్రవారం అమరచింతలో సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె.విజయరాములుని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, అమరజీవి కామ్రేడ్ జ్యోతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సృజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.జ్యోతి మాట్లాడుతూ కామ్రేడ్ జ్యోతి మహిళా సమస్యలు చాలా చురుకుగా పాల్గొనేదని అన్నారు. జ్యోతి కుటుంబంలో సమాజంలో ఆదర్శ నైతిక విలువల జీవనం సాగించిందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి వృత్తిలో అనేక రాజకీయ ఒత్తిడిలు ఇబ్బందులు ఉన్న పేదలకు న్యాయం చేయాలనే జిజ్ఞాస ఆమె నరనరాన ఇమిడి ఉన్నదని సంక్షేమ పథకాలకు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా ఆమె చేసిన కృషి ఎంతో ముఖ్యమైనదని అన్నారు. జ్యోతి మరణం ఎంతో కలిచి వేసిందని కమ్యూనిస్టు పార్టీకి విజయరాముల కుటుంబానికి తీరని లోటు అని జ్యోతి ఆశయ సాధనకు మహిళలోకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గీత, ఎన్ఎఫ్ఐడబ్ల్యు మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి కొండిగంటి పద్మావతి, సిపిఐ నాయకులు కుటుంబ సభ్యులు చెన్నమ్మ శారద భారతి లక్ష్మీనారాయణ కురుమూర్తి బాలస్వామి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యం.డి.కుతూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా గేమ్స్ విజయవంతం చేయాలి: అధికారులను ఆదేశించిన సీఎస్

హైదరాబాద్, సెప్టెంబర్ 18: సమన్వయంతో ఖేలో ఇండియా గేమ్స్ విజయవంతం చేయాలని అధికారులకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని మరో ఐదు నగరాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఆ నగరాలు.. హన్మకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మంలో నిర్వహిస్తామని వివరించారు. 18 ఏళ్ల లోపు క్రీడాకారులతో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 27 క్రీడా విభాగాల్లో పోటీలు ఉంటాయని చెప్పారు. దాదాపు 6,050 మంది క్రీడాకారులు ఈ గేమ్స్‌లో పాల్గొంటారని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు. 14 వ్యక్తిగత క్రీడలు.. 6 టీమ్ ఈవెంట్లు ఉంటాయని వివరించారు. మరో 6 ఇతర క్రీడా విభాగాల్లో పోటీలు కూడా ఉంటాయని చెప్పారు. ఈ గేమ్స్ విజయవంతంగా నిర్వహించేందుకు 18 మందితో ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చైర్మన్, అలాగే క్రీడా శాఖ మంత్రి కో-చైర్మన్‌గా ఉంటారని తెలిపారు. ఇక 28 మంది ఉన్నతాధికారులతో ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. మరో 18 ప్రత్యేక కమిటీల ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేర్కొన్నారు.

# బీరం.లక్ష్మారెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ మంత్రులు



కొల్లాపూర్ :కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం.లక్ష్మారెడ్డి అంత్య క్రియలలో పాల్గొని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లక్ష్మారెడ్డి కి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మృతి తనను తీవ్రంగా కలచివేసిందని వారితో కలసి ప్రజా సమస్యలపై పోరాటం చేశామని గుర్తు చేసుకున్నారు. లక్ష్మారెడ్డి మాజీ సర్పంచిగా,సింగిల్ విండో అధ్యక్షులుగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఈప్రాంత అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం.హర్షవర్ధన్ రెడ్డి ని ఓదార్చి ధైర్యంగా ఉండాలని కోరుతూ లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ గౌడ్,మర్రి.జనార్ధన్ రెడ్డి, అలా.వెంకటేశ్వర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, రంగినేని.అభిలాష్ రావ్,మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు,స్థానిక నాయకులు ఉన్నారు.

# అంగన్‌వాడీ గుడ్లపై కలకలం! చిన్నారులకు పాడైన గుడ్లా?



సమయం ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండల కేంద్రంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పంపిణీ చేస్తున్న కోడిగుడ్ల నాణ్యతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాడైపోయినట్లు కనిపిస్తున్న గుడ్ల ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. చిన్నారులకు అందించే పౌష్టికాహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వారు కోరుతున్నారు. నెలకో సారి అందించాల్సిన గుడ్లను సుమారు 50 రోజులకు ఒకసారి మాత్రమే ఇస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి గుడ్ల నాణ్యతపై విచారణ జరిపి, లోపాలు ఉంటే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కలెక్టరేట్ లో ప్రపంచ వెదురు దినోత్సవం




మహబూబాబాద్ జిల్లా (సెప్టెంబర్ 18 వేకువ సమయం) : శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో జిల్లా కలెక్టర్,మహబూబాబాద్ అనుమతితో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిశ్రీజ మాట్లాడుతూ భూమి కోతను నివారించడంలో, నేలను గట్టిగా పట్టుకోవడంలో వెదురు ముఖ్య పాత్ర పోషిస్తుందని ఇది కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకుని, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని గ్రామీణ ప్రాంతాల్లోని చేతివృత్తిదారులకు, మేదరి కుటుంబాలకు వెదురు కళారూపాలు, బుట్టలు, గృహోపకరణాలు మంచి ఉపాధిని అందిస్తున్నాయని అన్నారు. ప్లాస్టిక్‌కు ఇది చక్కటి పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయం వెదురును మరింతగా పెంచుదాం, ప్రకృతిని కాపాడుకుందాం అని ఈ సందర్భంగా అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు,జిల్లా అధికారులు, ఐ డి ఓ సి,కార్యాలయ సిబ్బంది, జిల్లాలోని మేదర సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# మండల మహిళా సమాఖ్యలో.. అసలు ఏం జరుగుతోంది?

**రూ.5.55 లక్షల నగదు డ్రాపై అనుమానాలు.. రెండు మెమోలు, షోకాజ్ నోటీసు**




సమయం ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండల మహిళా సమాఖ్య ఏపీఎంపై గత రెండు నెలలుగా అవినీతి ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో రెండు మెమోలు, ఒక షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ ముసాయిదా బేగం తెలిపినట్లు సమాచారం. అయితే నోటీసులకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారులు వెల్లడించకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మహిళా సమాఖ్య ఖాతా నుంచి రూ.5.55 లక్షలు డ్రా చేసినట్లు సమాచారం. ఇందులో రూ.3 లక్షలు మహిళా పొదుపు సంఘాలకు, రూ.5 వేలు కార్యాలయ అద్దెకు చెల్లించగా, మిగిలిన రూ.2.50 లక్షలను కార్యాలయంలోని బీరువాలో ఉంచినట్లు అకౌంటెంట్ వెంకటేష్ తెలిపినట్లు తెలుస్తోంది. నగదు కార్యాలయంలో ఎందుకు ఉంచారన్న ప్రశ్నకు అది తన తప్పేనని చెప్పినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.



వైవిధ్యమైన పాత్రలతో దక్షిణాది సినీ పరిశ్రమలో ప్రత్యేక ముద్రవేసిన స్టార్ హీరోయిన్ జ్యోతిక. తాజాగా బాలీవుడ్ చిత్రం 'సిస్టమ్'తో ఓటీటీ వేదికగా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ ప్రాజెక్ట్ ప్రమోషన్స్ సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన సినీ ప్రస్థానం, నార్త్-సౌత్ చిత్ర పరిశ్రమల మధ్య ఉన్న పని సంస్కృతి, మహిళా నటుల హక్కుల గురించి ఎంతో ధైర్యంగా మాట్లాడారు. నటిగా తన అంతరంగాన్ని ఆవిష్కరించిన ఆ విశేషాలు ఆమె మాటల్లోనే...

# సౌత్ నన్ను ఆదరించింది



నా మొదటి హిందీ సినిమా 'డోలీ సజాకే రఖ్నా' బాక్సాఫీసు వద్ద ఘోరంగా ఫ్లాప్ అయినప్పుడు.. బాలీవుడ్ ఇండస్ట్రీ నాకు ఒక్కసారిగా తలుపులు మూసేసింది. మొదటి సినిమాతోనే వైఫల్యాన్ని ఎదుర్కోవడం నన్ను తీవ్ర నిరాశకు గురిచేసింది. బాలీవుడ్ తిరస్కరించిన ఆ సమయంలో సౌత్ పరిశ్రమ నన్ను ఎంతగానో ఆదరించింది. నా మొదటి తమిళ సినిమా ఆశించిన విజయం సాధించకపోయినా అక్కడి మేకర్స్, ప్రేక్షకులు నా వైఫల్యాన్ని చూడలేదు.

## సొంతింటి అమ్మాయిలా గుర్తింపు

సౌత్ మేకర్స్ నాలోని నటిని, నా ప్రతిభను గుర్తించి వరుసగా ఎన్నో అద్భుతమైన అవకాశాలు ఇచ్చారు. నిజం చెప్పాలంటే చెన్నై నగరం, అక్కడి ప్రేక్షకులు నేను ఊహించిన దానికంటే ఎంతో ఎక్కువే ఇచ్చి నన్ను వారి సొంత ఇంటి అమ్మాయిలా గుండెల్లో పెట్టుకున్నారు. ఆ ఆదరణే నన్ను సౌత్‌లో దశాబ్దాలపాటు స్టార్ హీరోయిన్‌గా నిలబెట్టింది. ఆ తర్వాత వివాహం, పిల్లల బాధ్యతల వల్ల నేను సినిమాలకు చాలా కాలంపాటు లాంగ్ బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత పూర్తిస్థాయిలో కెమెరా ముందుకు వచ్చినప్పుడు నాలో తెలియని ఒక భయం, చేతుల్లో వణుకు మొదలయ్యాయి.

## సున్నా నుంచి సరికొత్త ప్రయాణం

గతంలో నాకు ఎంత అనుభవం ఉన్నా.. కెరీర్‌ను మళ్లీ మొదటి నుంచి, సున్నా నుంచి ప్రారంభిస్తున్నట్టు అనిపించింది. నటన మాత్రమే కాదు.. సుదీర్ఘ విరామం కారణంగా హిందీ భాషపై పట్టు కోల్పోవడంతో లాంగ్వేజ్ కూడా నాకు పెద్ద సవాలుగా మారింది. అయితే నా ఈ సెకండ్ ఇన్నింగ్స్‌లో బాలీవుడ్‌కు తిరిగి వచ్చాక ఇక్కడ గొప్ప సానుకూల మార్పును గమనించాను. ప్రస్తుతం హిందీ చిత్ర పరిశ్రమలో, ముఖ్యంగా డిజిటల్ యుగంలో ఓటీటీ రంగం విస్తరించిన తర్వాత 40 ఏళ్లు పైబడిన మహిళా నటుల కోసం ఎంతో వైవిధ్యమైన, సవాలుతో కూడిన పవర్‌ఫుల్ పాత్రలు రాస్తున్నారు.

## వయసు హద్దులు చెరిపేసే ఓటీటీ

ఒకప్పుడు హీరోయిన్లకు 30 ఏళ్లు దాటితే కెరీర్ ముగిసిపోయిందనే ముద్ర వేసేవారు. కానీ నేడు ఆ హద్దులు పూర్తిగా చెరిగిపోయాయి. మహిళా ప్రాధాన్యం ఉన్న వైవిధ్యమైన కథలు ఇక్కడ పుట్టుకొస్తున్నాయి. నిజాయతీగా చెప్పాలంటే ఈ విషయంలో సౌత్ ఇండస్ట్రీ ఇంకా ఎంతో మారాల్సి ఉంది. 40 ప్లస్ మహిళల కోణంలో కథలను అన్వేషించడంలో సౌత్ ఇంకా వెనుకబడే ఉంది. నార్త్, సౌత్ పరిశ్రమలు రెండింటిలోనూ ప్లస్‌లు, మైనస్‌లు ఉన్నాయి.

## పనిగంటల వివాదం

ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చకు దారితీసిన '8 గంటల పనివేళల' అంశంపై నా అభిప్రాయం చాలా స్పష్టం. దీపికా పదుకొణె తన సినిమాల్లో 8 గంటల షిఫ్ట్ అడగడంలో ఎలాంటి తప్పు లేదు. నిజానికి సౌత్ ఇండస్ట్రీలో నేను పనిచేసినప్పుడు ఇలాంటి డిమాండ్‌ను ప్రత్యేకంగా అడగాల్సిన అవసరమే ఎప్పుడూ రాలేదు. ఎందుకంటే అక్కడ 99 శాతం సినిమాల షూటింగ్స్ సాయంత్రం 6 గంటలకల్లా ప్యాకప్ అయిపోతాయి. ఉదయం 7 గంటలకో, లేదా 9 గంటలకో షూటింగ్ ప్రారంభించి సాయంత్రం కచ్చితంగా 6 గంటలకు ముగించడం అక్కడ దశాబ్దాలుగా పాటిస్తున్న ఒక ఆరోగ్యకరమైన అలవాటు. కానీ బాలీవుడ్‌లో మాత్రం ఉదయం నుంచి రాత్రి వరకు 12 గంటలపాటు విరామం లేకుండా సుదీర్ఘమైన షిఫ్ట్‌లు నడుస్తుంటాయి. ఇది శారీరకంగా, మానసికంగా ఎంతో అలసటను కలిగిస్తుంది. చిత్ర పరిశ్రమలో ఎంతోమంది స్టార్ హీరోలు 8 గంటల సమయం ముగియగానే.. ఆఖరికి షాట్ పూర్తయిందా లేదా అని కూడా చూడకుండా నేరుగా కారెక్కి వెళ్లిపోతుంటారు. వారిని ఎవరూ ప్రశ్నించరు. వారినెవరూ తప్పుబట్టరు.

## మాపైనే ఎందుకీ వివక్ష?

కెరీర్‌లో ఒక మంచి స్థానానికి చేరుకుని, ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న ఒక నటి తన పనిగంటల గురించి, పని-వ్యక్తిగత సమతుల్యత గురించి అడిగితే ఎందుకింత వివాదం చేయాలి? ఎందుకంత వివక్ష చూపాలి? ఒక వ్యక్తిగా, అంతకంటే ముఖ్యంగా ఒక తల్లిగా మహిళలకు ఇలాంటి సమయ పాలన ఎంతో అవసరం. మన సమాజంలో స్త్రీలు కెరీర్ మాత్రమే చూసుకుంటే సరిపోదు.

## పరస్పర సహకారంతోనే విజయం

సూర్య షూటింగ్స్‌లో బిజీగా ఉన్నప్పుడు నేను ఇల్లు, పిల్లల బాధ్యతలు చూసుకుంటాను. నేను షూటింగ్‌ల కోసం ముంబై వచ్చినప్పుడు సూర్య పిల్లల బాధ్యత తీసుకుంటారు. ఈ పరస్పర సహకారం వల్లే మేము వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను విజయవంతంగా సమన్వయం చేసుకోగలు గుతున్నాం.

## ప్రేక్షకుల ముందుకు 'సిస్టమ్'

ఈ సరికొత్త ఆలోచనలు, మారుతున్న సినిమా ధోరణుల మధ్యే నా తాజా చిత్రం 'సిస్టమ్' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదలైన ఈ సిరీస్ ఒక ఇంటెన్స్ కోర్ట్ రూమ్ డ్రామా. ఇందులో నేను సమాజంలో ఎలాంటి ఆర్థిక వనరులు, బ్యాక్ గౌండ్ లేని ఒక సాధారణ కోర్టు స్టెనోగ్రాఫర్ పాత్రను పోషించాను. సోనాక్షి సిన్హా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, ప్రముఖ దర్శకుడు అశుతోష్ గోవారికర్ డిఫెన్స్ లాయర్‌గా కీలక పాత్రలో నటించారు. ప్రసిద్ధ దర్శకురాలు అశ్విని అయ్యర్ తివారీ ఈ చిత్రాన్ని అద్భుతంగా, ఎంతో సహజంగా తెరకెక్కించారు. ఒక దర్శకురాలి సెట్స్‌లో పనిచేయడం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా సమాజంలో మహిళల వాణిని బలంగా వినిపించే ఇలాంటి కథలు, పాత్రలు మరిన్ని రావాల్సిన అవసరం ఉంది.

## దీపిక నిర్ణయం సరైనదే

షూటింగ్ ముగించుకుని ఇంటికి వెళ్లిన తర్వాత పిల్లలను చూసుకోవాల్సిన బాధ్యత, వారి చదువులు, ఎదుగుదలలో భాగం పంచుకోవాల్సిన అవసరం తల్లులకు ఉంటుంది. దీపిక ఇటీవల ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఒక తల్లిగా ఆ పాపను క్షేమంగా పెంచాల్సిన బాధ్యత ఇప్పుడు ఆమెపై ఉంది. కాబట్టి ఆమెకు 8 గంటల షిఫ్ట్ కచ్చితంగా అవసరం. ఒక తల్లిగా ఆమె దానికి పూర్తిగా అర్హురాలు. శ్రమ అనేది ఎప్పుడూ శరీరానికి, మనసుకు హాని కలిగించేలా ఉండకూడదు. పనికి, వ్యక్తిగత జీవితానికి మధ్య సమతుల్యత ఉన్నప్పుడే ఎవరైనా తమ వృత్తిలో ప్రతిభ కనబరచగలరు. నా వ్యక్తిగత జీవితంలో కూడా నా భర్త సూర్య, నేను ఇదే బ్యాలెన్స్ పాటిస్తాం. మా కుటుంబంలో ఒకరి నిర్ణయాలను, కెరీర్‌ను మరొకరం ఎంతో గౌరవించుకుంటాం.

---




ఆరోగ్య సమస్యలకు కచ్చితమైన, సమర్థమైన వైద్యం అందాలంటే, సదరు సమస్యలకు తగిన వైద్యులనే ఎంచుకోవాలి. మరీ ముఖ్యంగా మలద్వారంతో ముడిపడి ఉండే సమస్యలకు 'ప్రొక్టాలజిస్ట్'నే ఎంచుకోవాలి. సమస్య మూల కారణాన్ని గుర్తించి, దాన్ని కూకటివేర్లతో పెకిలించే సామర్థ్యం ఈ వైద్యులకు మాత్రమే ఉంటుందనీ, పైల్స్, ఫిషర్స్ మొదలైన రుగ్మతలకు మెరుగైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయనీ ప్రముఖ ప్రొక్టాలజిస్ట్, డాక్టర్ శాంతివర్ధని వివరిస్తున్నారు

నోటి ద్వారా తింటాం, మలద్వారం ద్వారా విసర్జిస్తాం. తినడానికి నోరు ఎంత కీలకమో, విసర్జనకు మలద్వారం కూడా అంతే ముఖ్యం కాబట్టి నోరును ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, మలద్వారాన్ని కూడా అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఈ ప్రదేశం ఎంతో సున్నితమైనది, సంక్లిష్టమైనది. మల పరిమాణాన్ని బట్టి రబ్బరు బ్యాండులా సాగుతూ, మూసుకుపోతూ ఉండే అద్భుతమైన యంత్రాంగాన్ని కలిగిన మలద్వారం, ఎక్కువగా నిర్లక్ష్యానికి గురవుతూ ఉంటుంది. దాంతో పైల్స్, ఫిషర్స్ లాంటి సమస్యలు వేధించడం మొదలుపెడతాయి. ఈ సమస్యల కారణాలు, పరిష్కారాల గురించి తెలుసుకుందాం!

## మొలలతో ముప్పు

శరీరంలో తయారయ్యే వ్యర్థం ఎప్పటికప్పుడు బయటకు వెళ్లిపోతూ ఉండాలి. అందుకే రోజంతా పేగుల్లో పేరుకుపోయిన వ్యర్థమంతా, ఉదయం నిద్ర లేవగానే కాలకృత్యాల రూపంలో బయటకొచ్చేస్తూ ఉంటుంది. అయితే ఈ విసర్జన ప్రక్రియ సహజసిద్ధంగా జరిగినప్పుడు, ఆ రోజంతా ఎలాంటి చీకూ చింతా లేకుండా గడిచిపోతుంది. ఇలా ఉదయాన్నే సుఖవిరోచనం జరగనప్పుడు ముక్కడం మొదలుపెడతారు. విరోచనమయ్యే సూచనలు లేకున్నా, ఎక్కువసేపు కూర్చుండిపోతారు. దాంతో లోపలున్న పైల్స్, స్పాంజి బంతుల్లా నెమ్మదిగా బయటకు తోసుకురావడం మొదలుపెడతాయి. ఈ పరిస్థితిలో ప్రెజర్‌తో మలాన్ని విసర్జించే ప్రయత్నం చేసినప్పుడు, మొలలు పగిలిపోతాయి. దాంతో రక్తస్రావం మొదలవుతుంది. బయటకు ఉబ్బినట్టుండే మొలలున్న వాళ్లలో రక్తస్రావం కనిపించకపోవచ్చు. ఇలాంటి మొలల విషయంలో వాటి నుంచి రక్తం బయటకు కారకపోయినా, లోపలే గూడుకట్టుకుపోతుంది. అంతర్గత మొలలతో నొప్పి లేకపోయినా, రక్తస్రావం ఉంటుంది. కానీ బహిర్గత మొలలు రక్తస్రావం లేకపోయినా, నొప్పితో వేధిస్తాయి.

## చికిత్స కీలకం

బహిర్గత మొలలను మందులతో తగ్గించగలిగితే రోగికి ఉపశమనం కలుగుతుంది. కానీ రక్తస్రావం అవుతున్న అంతర్గత మొలలకు లేజర్‌తో, స్టాప్లర్‌తో లేదా ఇంజెక్షన్లతో చికిత్స చేయొచ్చు. అయితే పూర్వం మొలలను కత్తిరించి, కుట్టు వేసేవారు. ఇలా చేయడం వల్ల మలద్వారం వదులైపోయి, మలవిసర్జన మీద నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంటూ ఉండేది. దాంతో ప్రత్యామ్నాయంగా కొందరు నాటువైద్యులను ఆశ్రయిస్తూ ఉంటారు. మొలలను కత్తిరించకుండా, మలవిసర్జన మీద నియంత్రణ కోల్పోకుండా, మలద్వారం వదులవకుండా, మొలలను వాటి వాటి స్థానాలకు చేర్చే సమర్థమైన చికిత్సలు ఇప్పుడు అందుబాటులోకొచ్చాయి. 20% మేర మలవిసర్జన నియంత్రణ, మొలల మీదే ఆధారపడి ఉంటుంది. కాబట్టి వాటిని తొలగించని చికిత్సలను అందించే, సంబంధిత రంగంలో శిక్షణ పొందిన ప్రొక్టాలజిస్టులనే ఆశ్రయించాలి.

## ఫిషర్స్‌తో అసౌకర్యం

నోట్లో ఉండే మ్యూకోసా, మలద్వారం లోపల ఉండే మ్యూకోసా ఒకటే! కాబట్టి నాలుక, పెదవుల లోపల, బుగ్గల్లో పుండ్లు ఎంతగా బాధిస్తాయో, మలద్వారం లోపల తలెత్తే ఫిషర్స్ కూడా అంతే వేధిస్తాయి. ఈ సమస్య విపరీతంగా బాధిస్తుంది కాబట్టి మలవిసర్జనే మానేస్తూ ఉంటారు. దాంతో మలబద్ధకం పెరిగి, ముక్కడం మొదలుపెడతారు. దాంతో మ్యూకోజా చీరుకుపోయి, మంట, నొప్పి వేధిస్తాయి. ఆ సమయంలో కొందరు, నొప్పి తగ్గించే మందులు, సుఖవిరోచన మందులు వాడుకుంటూ తాత్సారం చేస్తూ ఉంటారు. ఫలితంగా అది మానని పుండులా మారిపోయి, దాన్లో మలం పేరుకుపోతూ, ఆ ప్రదేశం మరింత కుళ్లిపోయి సమస్య మరింత జటిలమవుతుంది. సుదీర్ఘ ప్రయాణాలు చేసినప్పుడు, ఆ ప్రదేశంలో ఎక్కువ చమట పట్టినప్పుడు, మధుమేహం బారిన పడ్డప్పుడు... ఆ ఫిషర్ మరింత లోపలకు తొలుచుకుంటూ వెళ్లిపోయి, మలద్వారం పరిసరాల్లో పుండులా, గడ్డలా బహిర్గతమవడం మొదలుపెడుతుంది.

## ఫిస్టులా బాధలు

మల ద్వారం దగ్గర తలెత్తే సెగ్గడ్డలను పోలిన సమస్య ఇది. వీటిని చూసి, వేడి చేసి సెగ్గడ్డ వచ్చిందని అనుకుంటూ ఉంటారు. వీటికి కొందరు గవద పట్టీలు అంటిస్తే, ఇంకొందరు వేడి కాపడం పెట్టడం, స్వయంగా యాంటీబయాటిక్స్ కొని వాడేయడం చేస్తూ ఉంటారు. కానీ మలద్వారం పరిసరాల్లో ఎలాంటి పుండు, సెగ్గడ్డ వచ్చినా, దాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. ప్రారంభంలో గడ్డ లేదా పుండులా కనిపించినా, ఆ తర్వాత దానికి రంధ్రం ఏర్పడి చీము కారడం మొదలుపెడుతుంది. అయితే ఈ ఫిస్టులా వేరు, మల ద్వారం లోపల ఉంటే, దాని కొమ్మలు మలద్వారం పరిసరాల్లో పుండ్ల రూపంలో బయటకు కనిపిస్తాయి. ఈ సమస్యను సమూలంగా నిర్మూలించడం కోసం, కొమ్మలను కత్తిరించడానికి బదులుగా, వేరును పెకిలించాల్సి ఉంటుంది. ఫిస్టులా చికిత్సలో ఏ చిన్న పొరపాటు జరిగినా, మలవిసర్జన మీద నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఫిస్టులా తిరగబెట్టినా ఫర్వాలేదు. దాన్ని చికిత్సతో సరిచేసుకోవచ్చు. కానీ స్ఫింక్టర్లు దెబ్బతిని మలవిసర్జన మీద నియంత్రణ కోల్పోతే, ఆ సమస్యను సరిదిద్దడం కష్టం. కాబట్టి ఫిస్టులా చికిత్సలో భాగంగా మలవిసర్జన నియంత్రణకు తోడ్పడే స్ఫింక్టర్లను చెక్కుచెదరనివ్వని ప్రొక్టాలజిస్టులనే ఆశ్రయించాలి.

# ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి






వేకువ సమయశీ// మంచిర్యాల,సెప్టెంబర్ 18, 2026: ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల తహసిల్దార్ రాఘవేంద్ర తో కలిసి సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులముల సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని నక్కలపల్లి గ్రామంలో గల జి. పి. కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా చేపట్టిన హియరింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, వేగవంతంగా చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో స్పష్టంగా ఉండేలా జాబితా రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి



వేకువ సమయం సెప్టెంబర్ 18 కీసర ప్రతినిధి : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా నోటీసుల హియరింగ్, ధృవపత్రాల అప్‌లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, జిల్లా ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉప్పల్, హబ్సిగూడ ప్రాంతాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఓటర్ల వివరాల నిర్ధారణ, ఎన్నికల సంఘం సూచించిన ధృవీకరణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయిలో ఓటర్లకు అందుతున్న సహాయం, రికార్డుల పరిశీలన, ధృవీకరణ ప్రక్రియలను స్వయంగా తనిఖీ చేశారు. మ్యాపింగ్ జరగని ఓటర్లు, ఓటర్ కార్డుల్లోని వ్యత్యాసాలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల పరిశీలనను నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు హియరింగ్‌కు హాజరైనప్పుడు వారి వివరాలను పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధృవీకరించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు క్రమపద్ధతిలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిర్ణీత గడువులో ప్రక్రియ పూర్తయ్యేలా తగిన సిబ్బందిని ఏర్పాటు చేసి రోజువారీ లక్ష్యాలతో పనిచేయాలని సూచించారు. హియరింగ్‌లు, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం వంటి అంశాలను నిరంతరం సమీక్షించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలు నిర్వహిస్తున్న రిజిస్టర్లతో పాటు కంప్యూటర్లలో ధృవీకరణ పత్రాల అప్‌లోడింగ్ ప్రక్రియను కూడా సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఉప్పల్ తహసీల్దార్ పూల్‌సింగ్, డిప్యూటీ కమిషనర్, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బందికి స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన సీపీ అంబర్ కిషోర్ ఝా



వేకువ సమయం//మంచిర్యాల, సెప్టెంబర్ 18 : రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీపీ స్వయంగా భక్తులకు, పోలీసు సిబ్బందికి అన్నప్రసాదాన్ని వడ్డించారు. పోలీసు సిబ్బందితో కలిసి భోజనం చేసి, వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఐకమత్యం, సమన్వయం, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని, విధుల నిర్వహణలో పరస్పర సహకారం, సమన్వయానికి ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు సిబ్బందికి సూచించారు. వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు సేవాభావంతో విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సీపీ ఆకాంక్షించారు.

## మౌనంగానే ఉండమని అంటోంది మన రాజ్యాంగం!

సమయం ప్రతినిధి : 2026లో పార్లమెంట్ ఆమోదించిన సవరణ చట్టం 1971 నాటి 'జాతీయ గౌరవాలకు అవమాన నిరోధక చట్టం'లోని సెక్షన్ 3ను మార్చింది. ఇంతవరకు ఈ సెక్షన్ జాతీయగీతం (జనగణమన) ఆలాపనకు అడ్డుపడటాన్ని మాత్రమే నేరంగా చూసేది. ఇప్పుడు అదే రక్షణను జాతీయ గేయం (వందేమాతరం)కు కూడా వర్తింపజేస్తున్నది. ఈ చట్టం ప్రకారం 'వందేమాతరం' పాడుతున్నప్పుడు అడ్డుపడినా, అవమానించినా దానిని నేరంగా పరిగణిస్తారు. అయితే గేయాన్ని పాడకుండా ఎవరైనా మౌనంగా ఉంటే, అది కూడా నేరమేనా? ఈ ప్రశ్నకు సమాధానం వెతకాలంటే ముందు మరో ప్రాథమిక ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలి. మౌనం అంటే ఏమీ చెప్పకపోవడమేనా, లేక అది కూడా ఒక రకమైన వ్యక్తీకరణేనా? మన రాజ్యాంగం దీనికి స్పష్టమైన సమాధానమే ఇస్తున్నది. రాజ్యాంగంలోని 19వ అధికరణ ప్రతి పౌరుడికీ భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను ఇస్తున్నది. సాధారణంగా మనం దీన్ని 'మాట్లాడే హక్కు'గా అర్థం చేసుకుంటాం. కానీ కోర్టులు దీన్ని మరింత లోతుగా చూస్తున్నాయి. ఒక విషయాన్ని చెప్పే హక్కు ఎంత ముఖ్యమో, చెప్పకుండా ఉండే హక్కు కూడా అంతే ముఖ్యమని నొక్కి చెబుతున్నాయి. ఎవరైనా ఒక విషయాన్ని అంగీకరించినా, అంగీకరించకపోయినా, మౌనం ద్వారానే తన అభిప్రాయాన్ని తెలియజేయవచ్చు. ఆ హక్కును కూడా రాజ్యాంగం కాపాడుతుంది. భారత అత్యున్నత న్యాయస్థానం దీన్ని పలు సందర్భాలలో నిరూపించింది. 1986లో బిజోయ్ ఇమాన్యుయేల్ వర్సెస్ కేరళ రాష్ట్రం అనే కేసు మంచి ఉదాహరణ. కేరళలో క్రైస్తవ మత విశ్వాసం కలిగిన ఇద్దరు పిల్లలు జాతీయగీతం పాడేటప్పుడు గౌరవంగా నిలబడేవారు. అయితే జాతీయగీతాన్ని ఆలపించడం లేదని పాఠశాల వారిని బహిష్కరించింది. ఈ కేసులో సుప్రీంకోర్టు గౌరవంగా నిలబడటమే సరిపోతుంది, పాడాలని బలవంతం చేయలేమని, పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చుకోవాలని తీర్పునిచ్చింది. ఈ తీర్పుకు భావ వ్యక్తీకరణ స్వేచ్ఛతో పాటు, మతస్వేచ్ఛనిచ్చే 25వ అధికరణ కూడా మద్దతునిచ్చింది. 1978లో నందిని సత్పతి వర్సెస్ పి.ఎల్.దానీ కేసులో, పోలీసుల విచారణలో కూడా మౌనంగా ఉండే హక్కును కోర్టు సమర్థించింది. వేర్వేరు సందర్భాలే అయినా, వీటన్నింటి వెనుక ఉన్న సూత్రం ఒక్కటే. మాట్లాడాలా వద్దా అనేది వ్యక్తి నిర్ణయం. శాసన అధికారం ద్వారా ఒక వ్యక్తి తనకు ఇష్టం లేని విషయాన్ని మాట్లాడాలని బలవంతం చేయడం కుదరదు. ఇదే సూత్రాన్ని ఇతర దేశాలు కూడా అనుసరించాయి. అమెరికాలో 1943లోనే వెస్ట్ వర్జీనియా వర్సెస్ బార్నెట్ కేసులో విద్యార్థులను జెండాకు వందనం చేయాలని బలవంతం చేయలేమని కోర్టు తీర్పు ఇచ్చింది. దేశమేదైనా పౌరుడి నోటిలో బలవంతంగా మాటలు కుక్కడం ప్రజాస్వామ్య విరుద్ధమే. మరి జాతీయగీతాన్ని గౌరవించాలని కూడా రాజ్యాంగమే చెబుతున్నది కదా? అవును, చెప్పింది. 51ఎ అధికరణ ప్రకారం, జాతీయగీతానికి గౌరవం చూపడం ప్రతి పౌరుడి బాధ్యత. కానీ ఇక్కడ ఒక సూక్ష్మమైన తేడా ఉంది. గేయాన్ని పాడడం మాత్రమే గౌరవం కాదు. గేయంపై గౌరవంతో నిలబడటం, భంగపరచకుండా ఉండటం కూడా గౌరవించడమే. ఉదాహరణకు రాజకీయ సభలు జరుగుతున్న సందర్భంలో మసీదులో కల్మాను చదువుతున్నప్పుడు నాయకులు తమ ప్రసంగాన్ని ఆపి, తర్వాత కొనసాగిస్తారు. నిస్సందేహంగా ఇది గౌరవాన్ని ప్రకటించడమే. వారు కూడా కల్మాను చదివితేనే గౌరవం ప్రకటించినట్లు కాదు కదా? మౌనంగా నిలబడడం కూడా ఒక విధమైన గౌరవ వ్యక్తీకరణలో భాగమే. బాధ్యత, హక్కు ఈ రెండూ కలిసే ఉంటాయి. ఇప్పుడు 2026లో వచ్చిన కొత్త చట్టాన్ని ఇదే కోణం నుంచి చూద్దాం. ఈ చట్టం వందేమాతరం ఆలాపనకు అడ్డుపడటాన్ని, పాడుతున్నవారిని భంగపరచటాన్ని నేరంగా పరిగణిస్తుంది. ఈ నేరానికి మూడేళ్ల వరకు జైలు శిక్ష ఉంది. అంతేగానీ గేయాన్ని పాడుతున్నప్పుడు మౌనంగా నిలబడి గౌరవాన్ని ప్రకటిస్తున్నవారు నేరస్థులు అని ఈ చట్టం చెప్పడం లేదు. పైన చెప్పిన రాజ్యాంగ సూత్రం ప్రకారం చూస్తే, ఈ మౌనం రాజ్యాంగం కాపాడే వ్యక్తీకరణ స్వేచ్ఛలో భాగమే. అయితే, ఇది రాతలో ఎంత స్పష్టంగా ఉన్నా ఆచరణలో మాత్రం అంత సులభంగా కొనసాగదు. మూడేళ్ల జైలు శిక్ష అనే మాట వినగానే పాఠశాలలు, సంస్థలు భయపడతాయి. రిస్క్ వద్దని అందరినీ పాడమని ఒత్తిడి చేసే అవకాశం ఉంది. ఇదే అసలు సమస్య. చట్టం సరిగ్గానే ఉన్నప్పటికీ, దాన్ని అమలు చేసే చేతుల్లో రాజ్యాంగ సూత్రంపై అవగాహన లేకపోతే, హక్కు ఆచరణలో కనుమరుగవుతుంది. కాబట్టి వందేమాతరం వివాదంలో అసలు ప్రశ్న గేయం ఎన్ని చరణాలు పాడాలి అన్నది కాదు. మౌనాన్ని కూడా ఒక చెల్లుబాటు అయ్యే వ్యక్తీకరణగా గుర్తించగలమా? అన్నదే అసలు ప్రశ్న. ఈ గుర్తింపు ఉంటేనే గేయానికి గౌరవం, పౌరుని వ్యక్తిగత స్వేచ్ఛ రెండూ కలిసి నిలబడతాయి. ఒకటి లేకపోతే మరొకటి అసంపూర్ణమే. ఇక్కడ ఒక విషయం స్పష్టం చేయాలి. ఈ విధంగా మౌనంగా ఉండే హక్కు వందేమాతరం విషయంలో సరిగ్గా ఇలాగే వర్తిస్తుందని ఇంతవరకు ఏ కోర్టూ నేరుగా తేల్చలేదు. ఇది గతంలో జాతీయగీతంపై వచ్చిన తీర్పుల ఆధారంగా చేసిన హేతుబద్ధమైన అంచనా మాత్రమే. అన్ని వర్గాల వారు ఇతరుల విశ్వాసాలను కూడా గౌరవిస్తూ చేయి చేయి కలిపి ముందుకు సాగినప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభవయోగ్యం అవుతుంది. కాబట్టి పాడుతున్న వారికి అభ్యంతరం చెప్పకుండా, పాడని వారిని బలవంతం చేయకుండా ఉండగలిగే సంస్కారమే ఈ దేశానికి నిజమైన రక్షణ కవచం.

## పల్లె దవాఖానాల్లో సేవలు మెరుగుపరచాలి
## ఎంఎల్‌హెచ్‌పీలకు డీఎంహెచ్‌ఓ డా. కె. ఆనంద్ ఆదేశాలు



వేకువ సమయం సెప్టెంబర్ 18 కీసర ప్రతినిధి : మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని పల్లె దవాఖానాల మెడికల్ ఆఫీసర్లు (ఎంఎల్‌హెచ్‌పీలు), రిపోర్టింగ్ సూపర్వైజర్లతో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. ఆనంద్ కార్యక్రమాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతాయిపల్లిలోని ఐడీఓసీ మొదటి అంతస్తులోని డీఎంహెచ్‌ఓ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశానికి ఇరు డివిజన్ల ఉప జిల్లా వైద్యాధికారులు, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు, రిపోర్టింగ్ సూపర్వైజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. ఆనంద్ మాట్లాడుతూ పల్లె దవాఖానాలు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించే కీలక కేంద్రాలని, ప్రతి కేంద్రంలో వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా, ఏఎన్‌ఎంలతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. మాతా, శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గర్భిణీలను ప్రారంభ దశలోనే గుర్తించి నమోదు చేయడం, ఏఎన్‌సీ పరీక్షలు, హైరిస్క్ గర్భిణీల పర్యవేక్షణ, టీకాలు, పోషకాహార సప్లిమెంట్లు, ప్రసవానంతర సేవలు, అవసరమైన రిఫరల్ సేవలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పిల్లల్లో పోషకాహార లోపాలు, జన్యుపరమైన సమస్యలను ముందుగానే గుర్తించి వైద్య సేవలు అందించాలని సూచించారు. జ్వరం, విరేచనాలు, నీటి ద్వారా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, టైఫాయిడ్, చర్మ సంబంధిత సమస్యలకు పల్లె దవాఖాన స్థాయిలోనే అవసరమైన వైద్యం అందించాలని, తీవ్ర కేసులను వెంటనే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని అన్నారు. టిబీ నియంత్రణలో డాట్స్, కుష్ఠు వ్యాధి నియంత్రణలో డీపీఎంఆర్ సేవలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి అసాంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్‌ను నిరంతరం నిర్వహించి, వ్యాధిగ్రస్తులకు చికిత్స, ఫాలోఅప్ కొనసాగింపును పర్యవేక్షించాలని తెలిపారు. కిశోర బాలబాలికలకు ఆరోగ్య సలహాలు, పోషకాహార లోపాల గుర్తింపు, చికిత్స, రిఫరల్ సేవలు అందించాలన్నారు. పల్లె దవాఖానాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటామని, జేఏఎస్ నిధులు సకాలంలో అందేలా చూస్తామని డా. ఆనంద్ తెలిపారు. అందుబాటులో ఉన్న నిధులను ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమానికి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించడంతో పాటు రికార్డులు, ఆన్‌లైన్ డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేయడం ఎంఎల్‌హెచ్‌పీల బాధ్యత అని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, ప్రజలకు అందాల్సిన సేవల్లో అలసత్వం ప్రదర్శించినా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డా. ఆనంద్ హెచ్చరించారు. ప్రతి ఎంఎల్‌హెచ్‌పీ తన పరిధిలోని ప్రజలకు అందించే ఆరోగ్య సేవలకు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు.




'హను-మాన్', 'మిరాయ్' వంటి వరుస పాన్-ఇండియా విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనదైన ముద్ర వేసిన యంగ్ సూపర్ హీరో తేజ సజ్జా హీరోగా రాబోతున్న సరికొత్త విజువల్ వండర్ 'జాంబీ రెడ్డి 2 NXT LVL (Zombie Reddy2 NXT LVL). టాలీవుడ్‌లో జాంబీ జానర్‌ను పరిచయం చేసి బ్లాక్‌బస్టర్ కొట్టిన 'జాంబీ రెడ్డి'కి ఇది సీక్వెల్. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు ఒరిజినల్ క్రియేటర్ ప్రశాంత్ వర్మ మెంటార్‌గా వ్యవహరిస్తుండగా.. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'రానా నాయుడు', 'హక్' వంటి సూపర్ హిట్ సిరీస్‌ల దర్శకుడు, ప్రముఖ రచయిత సుపర్ణ్ ఎస్. వర్మ (Suparn S Varma) దర్శకత్వం వహిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే తేజ సజ్జా (Teja Sajja) పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్‌కు ఆడియన్స్ నుంచి మైండ్ బ్లోయింగ్ రెస్పాన్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ షనాయా కపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండగా, కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర (Real Star Upendra) అత్యంత కీలక పాత్రలో నటిస్తున్నారు. సెప్టెంబర్ 18న ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయనకు బర్త్‌డే విషెస్ తెలియజేస్తూ విడుదల చేసిన స్పెషల్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ పోస్టర్‌లో ఉపేంద్రను ఇప్పటివరకు ఎవరూ ఊహించని సరికొత్త వైల్డ్, ఫియర్స్ అవతార్‌లో ప్రెజెంట్ చేశారు. దట్టమైన అడవిలో భారీ వృక్షం కొమ్మకు తలకిందులుగా వేలాడుతూ.. చేతిలో భీకరమైన పొడవైన ఆయుధాన్ని పట్టుకుని.. కోపంగా చూస్తున్న ఉపేంద్ర లుక్ గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. రఫ్ అండ్ రా గెటప్, విరబోసిన జుట్టు, ట్రైబల్ డిజైన్లతో కూడిన డార్క్ కాస్ట్యూమ్స్ ఈ క్యారెక్టర్ ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో స్పష్టం చేస్తున్నాయి. బ్యాక్‌గ్రౌండ్‌లో వెలుగుతున్న కాగడాలు, మిస్టీరియస్ వాతావరణం పోస్టర్‌కు సరికొత్త ఫాంటసీ-యాక్షన్ డెప్త్‌ను తీసుకొచ్చాయి. పోస్టర్‌పై డిజైన్ చేసిన READY TO TURN THE WORLD UPSIDE DOWN (ప్రపంచాన్ని తలకిందులు చేయడానికి సిద్ధంగా ఉన్నాడు) అనే ట్యాగ్‌లైన్ ఉపేంద్ర గెటప్‌కు పర్ఫెక్ట్‌గా సూట్ అయింది. విలక్షణ నటనతో ఎప్పుడూ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే ఉపేంద్ర.. ఈ చిత్రంలో తన కెరీర్‌లోనే మునుపెన్నడూ చూడని పాత్రలో విశ్వరూపం చూపించనున్నట్లు తెలుస్తోంది. ఈ భారీ చిత్రాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలతో పాటు విదేశీ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని నేపాలీ, జపనీస్ భాషల్లోనూ గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




టాలీవుడ్ టైర్ 2 హీరోస్ థియేట్రికల్ బిజినెస్ సైతం యాభై కోట్లు దాటుతోందంటే.. వారికి కూడా క్రేజ్ ఉందని ఆనందించవచ్చు. అయితే అందుకు తగ్గ రాబడి రాకపోతే వారి ఇమేజ్ డ్యామేజ్ అయ్యే ఛాన్సెస్ ఉన్నాయి.. ఆ ముచ్చటేంటో చూద్దాం. నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన 'ద ప్యారడైజ్' మూవీ బడ్జెట్ రూ. 200 కోట్లని తెలుస్తోంది. ఈ చిత్రానికి బజ్ క్రియేట్ అయింది. దాంతో ప్రపంచ వ్యాప్తంగా ప్రీరిలీజ్ థియేట్రికల్ బిజినెస్ కూడా బాగానే జరిగిందని తెలుస్తోంది. నాని- శ్రీకాంత్ ఓదెల కాంబోలో ఇంతకు ముందు వచ్చిన 'దసరా' చిత్రం థియేటర్లలోనూ సందడి చేసింది. ఆ కారణంగానే ఇప్పుడు 'ద ప్యారడైజ్' మూవీ థియేట్రికల్ బిజినెస్ రూ. 103 కోట్లు జరిగిందని తెలుస్తోంది. ఓటీటీ, శాటిలైట్, డిజిటల్ ప్లాట్ ఫామ్స్ ద్వారా మరో వంద కోట్లకు పైగా పోగేస్తుందని, అందువల్ల ఈ చిత్రానికి లాస్ అన్న మాటే ఉండదనీ కొందరు అంటున్నారు. అయితే థియేటర్స్ ద్వారా 'ద ప్యారడైజ్' ఎంత లేదన్నా.. కనీసం 180 కోట్ల వరకు రాబట్టాల్సి ఉంటుంది. అప్పుడే సినిమాను సక్సెస్ కేటగిరీలో చేరుస్తారని ట్రేడ్ పండిట్స్ అంటున్నారు. టాలీవుడ్ టూ టైర్ హీరోస్‌గా పేరొందిన నాని, విజయ్ దేవరకొండ, నితిన్, రామ్, అఖిల్, నాగ చైతన్య వంటి హీరోల ప్రీరిలీజ్ బిజినెస్ పరిశీలిస్తే 'ద ప్యారడైజ్' అన్నిటి కన్నా మిన్నగా నిలచింది. మొన్నటి వరకు టూ టైర్ హీరోస్‌లో హయ్యెస్ట్ థియేట్రికల్ బిజినెస్ చేసిన మూవీగా విజయ్ దేవరకొండ 'లైగర్' నిలచింది. ఈ మూవీ 88 కోట్ల 40 లక్షల రూపాయల ప్రీరిలీజ్ బిజినెస్ చేసింది. ఆ తరువాతి స్థానంలోనూ విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్ డమ్' 54 కోట్ల బిజినెస్‌తో నిలచింది. ఆ తరువాతి స్థానం కూడా విజయ్ నటించిన 'ఖుషి' చిత్రం 52 కోట్ల బిజినెస్‌తో ఉంది. ఈ మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా మ్యాజిక్ చేయలేకపోయాయి. మరో విశేషమేంటంటే టూ టైర్ హీరోస్ టాప్ ప్రీ రిలీజ్ బిజినెస్‌లో నాలుగు చిత్రాలు విజయ్ దేవరకొండవే ఉండడం విశేషం. ఆయన నటించిన 'ఫ్యామిలీ స్టార్' సైతం 43 కోట్ల బిజినెస్ చేసింది.. అది కూడా అంతగా ఆకట్టుకోలేకపోవడం గమనార్హం. ఈ జాబితాలో నాని నటించిన 'ద ప్యారడైజ్' నంబర్ వన్ ప్లేస్‌లో నిలవగా, ఐదో స్థానంలో 'దసరా' 50 కోట్ల బిజినెస్‌తో నిలచింది. ఆ తరువాతి స్థానంలోనూ నాని నటించిన 'హిట్-3' ఉంది. ఇది రూ. 48.5 కోట్ల ప్రీరిలీజ్ బిజినెస్ చేసింది. మిగిలిన మూడు చిత్రాల్లో రామ్ నటించిన 'డబుల్ ఇస్మార్ట్' 48 కోట్లతో ఏడో స్థానంలోనూ, 'స్కంద' 46 కోట్లతో ఎనిమిదో స్థానంలోనూ నిలిచాయి. పదో స్థానంలో అఖిల్ తొలి సినిమా 'అఖిల్' 42 కోట్లతో ఉంది. ఈ చిత్రాల సక్సెస్ రేట్ చూస్తే నాని నటించిన 'దసరా, హిట్-3' మాత్రమే థియేటర్స్ లోనూ అలరించాయి. మిగిలిన ఏడు చిత్రాలు పరాజయం బాట పట్టినవే కావడం గమనార్హం. టూ టైర్ హీరోస్ ప్రీరిలీజ్ బిజినెస్ టాప్ టెన్‌లో 'ద ప్యారడైజ్' తో కలిపి నాని నటించిన మూడు చిత్రాలు చోటు చేసుకున్నాయి. ఈ జాబితాలో నిలచిన నాని సినిమాలు 'దసరా, హిట్-3' ప్రేక్షకులను మురిపించాయి. కాబట్టి రాబోయే 'ద ప్యారడైజ్' కూడా జనాన్ని ఆకట్టుకుంటుందని సినీ ఫ్యాన్స్ లెక్కలు వేస్తున్నారు. టూ టైర్ హీరోస్‌లో నాని తనదైన బాణీ పలికిస్తూ సాగుతున్నారు. ఏదో ఒక రోజు బంపర్ హిట్‌ను సొంతం చేసుకుంటే.. ఆయన కూడా మరింత పై స్థానం చేరుకొనే అవకాశం ఉంది. సెప్టెంబర్ 24న రాబోతున్న 'ద ప్యారడైజ్' నానికి ఎలాంటి సక్సెస్ చూపిస్తుందో చూద్దాం.




ప్రపంచ సినీ రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్స్ (99వ అకాడమీ అవార్డ్స్ - 2027) రేసులో భారత అధికారిక ఎంట్రీ ఏదనే దానిపై ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (FFI) అధికారిక ప్రకటన చేసింది. 'ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్' విభాగంలో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించే చిత్రంగా మరాఠీ మూవీ 'గోంధళ్' ఎంపికైంది. శుక్రవారం ముంబైలో జరిగిన మీడియా సమావేశంలో సెలక్షన్ కమిటీ చైర్‌పర్సన్ పి. శేషాద్రి ఈ వివరాలను వెల్లడించారు. మొత్తం 33 చిత్రాలతో కూడిన తుది జాబితా నుంచి పరిశీలన అనంతరం 'గోంధళ్'ను దేశ అధికారిక ఎంట్రీగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ప్రకటించారు.

ఆస్కార్ పరిశీలనలో రామ్ చరణ్ 'పెద్ది'

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన భారీ చిత్రం 'పెద్ది' (రావనంఆ) ఈసారి ఆస్కార్స్ అధికారిక ఎంట్రీ పరిశీలన జాబితాలో నిలవడం టాలీవుడ్ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తించింది. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి అత్యున్నత సాంకేతిక విలువలు, బలమైన భావోద్వేగాలతో రూపొందిన 'పెద్ది' కోసం ఎఫ్ఎఫ్ఐ సభ్యులు ప్రత్యేకంగా చర్చించారు. 'పెద్ది'తో పాటు దేశవ్యాప్తంగా వివిధ భాషల నుంచి మొత్తం 33 చిత్రాలు ఈ ఏడాది పోటీపడ్డాయి. ఇందులో సన్నీ డియోల్ 'బోర్డర్ 2', రణ్‌వీర్ సింగ్ 'ధురందర్', 'ధురందర్: ది రివెంజ్', యామీ గౌతమ్ 'హక్', ఫర్హాన్ అక్తర్ '120 బహదూర్', ఇంతియాజ్ అలీ 'మై వాపస్ ఆవుంగా', 'హనుమాన్ అంశ్' వంటి ప్రముఖ చిత్రాలు ఉన్నాయి. గత పది రోజులుగా ఈ 33 చిత్రాలను స్క్రీనింగ్ చేసి చర్చించిన కమిటీ.. చివరకు 'గోంధళ్', 'అంఘ్', 'ఇక్కిస్'లను టాప్-3 జాబితాలోకి తీసుకుని, అంతిమంగా 'గోంధళ్'కు ఓటు వేసింది. దీంతో చరణ్ 'పెద్ది' చిత్రానికి స్వల్ప తేడాతో అధికారిక ఎంట్రీ అవకాశం చేజారినట్లయింది.

# Cinema




ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ బ్యానర్‌పై ఎల్రెడ్ కుమార్ సమర్పణలో మదిమారన్ పుగళేంది దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మండాడి'. టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ , కోలీవుడ్ స్టార్ సూరి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల థియేటర్లలోకి వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే, సినిమా సక్సెస్ మీట్ వేదికగా దర్శకుడు మదిమారన్ పుగళేంది చేసిన కొన్ని అనుచిత వ్యాఖ్యలు టాలీవుడ్ వర్గాల్లో, సోషల్ మీడియాలో తీవ్ర దుమారానికి దారితీశాయి.

**అసలేం జరిగింది?**

చెన్నైలో జరిగిన 'మండాడి' సక్సెస్ మీట్‌లో దర్శకుడు మదిమారన్ మాట్లాడుతూ.. "సుహాస్ తమిళ పరిశ్రమలోకి రాకముందు, తన సొంత ఇండస్ట్రీలో (టాలీవుడ్‌లో) స్కిన్ టోన్ (రంగు) పరంగా కొన్ని జాతి వివక్ష వ్యాఖ్యలను ఎదుర్కొని చాలా బాధపడ్డాడు. కానీ తమిళనాడులో అలాంటివి ఉండవు.. తమిళ ప్రేక్షకులు అతడి రంగును ఎంతగానో ప్రేమించారు. ఇక్కడ సుహాస్ పోషించిన పాత్రను అందరూ నెత్తిన పెట్టుకుని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. సినిమా హిట్టయితే ఆ కామెంట్లకు సమాధానం ఇస్తానని అప్పుడే సుహాస్‌కు ప్రామిస్ చేశాను" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు బయటకు రావడంతోనే తెలుగు సినీ అభిమానులు, నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యూట్యూబ్ షార్ట్ ఫిలిమ్స్ స్థాయి నుంచి సొంత టాలెంట్‌తో హీరోగా ఎదిగిన సుహాస్‌ను తెలుగు ప్రేక్షకులు ఎల్లప్పుడూ గుండెల్లో పెట్టుకున్నారని, 'కలర్ ఫోటో', 'రైటర్ పద్మభూషణ్', 'ప్రసన్నవదనం' వంటి ఎన్నో చిత్రాల ద్వారా అతడిని అక్కున చేర్చుకున్నారని గుర్తుచేశారు. తమిళంలో సినిమాను హైప్ చేసుకోవడానికి తెలుగు ఇండస్ట్రీని, తెలుగు ప్రేక్షకులను కించపరిచేలా ఇలా మాట్లాడటం సిగ్గుచేటంటూ దర్శకుడిపై పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తమైంది. మరోవైపు, సుహాస్ కూడా ఎప్పుడూ తన సొంత పరిశ్రమ గురించి ఇలాంటి మాటలు మాట్లాడలేదని, ఆయన పేరును ఉపయోగించుకుని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని నెటిజన్లు కౌంటర్లు ఇచ్చారు.

**క్షమాపణలు చెబుతూ డైరెక్టర్ పోస్ట్**

ఈ వివాదం పెను దుమారంగా మారడంతో దర్శకుడు మదిమారన్ పుగళేంది సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ వివరణాత్మక పోస్ట్ పెట్టారు. తన మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారని, తెలుగు పరిశ్రమను లేదా అక్కడి ప్రేక్షకులను కించపరచడం తన ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. "నేను మాట్లాడిన మాటలు ఎవరి మనోభావాలనైనా గాయపరిచి ఉంటే క్షమించండి. నా మాటలు ఎప్పుడూ తెలుగు సినిమాను కానీ, తెలుగు ప్రేక్షకులను కానీ ఉద్దేశించినవి కావు. సుహాస్ అనే ఒక ప్రతిభావంతుడైన నటుడి ఎదుగుదల గురించి, ఆయన తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న వ్యక్తిగత విమర్శల గురించి మాత్రమే నేను ప్రస్తావించాను. ప్రతిభకు భాషా, ప్రాంతీయ భేదాలు ఉండవని.. నటనను అభిమానించే విషయంలో తమిళ, తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారని చెప్పడమే నా ఆంతర్యం. నన్ను, మా చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు కూడా ఎంతగానో ఆదరిస్తున్నారు. దయచేసి నా మాటలను సందర్భానికి తగినట్లుగా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను" అంటూ ఆయన తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ వివాదంపై టాలీవుడ్ ప్రేక్షకులు శాంతిస్తూనే, పరభాషా దర్శకులు ప్రమోషన్స్ కోసం వేరే పరిశ్రమను కించపరిచే ధోరణిని మానుకోవాలని హితవు పలుకుతున్నారు. సుహాస్ వంటి నేచురల్ యాక్టర్‌కు టాలీవుడ్ ఎప్పుడూ బలమైన పునాదిగానే నిలిచిందని మరోసారి గుర్తుచేస్తున్నారు.






OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085